www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 158 బుధవారం, మార్చి 04, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

● ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్



2లో

## ఇరాన్ చర్చల ప్రతిపాదన

తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు

ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ వ్యాఖ్య

ఆయుధ నిల్వలపై అనుమానాలొద్దని వెల్లడి



2లో

## కనువిందు చేసిన చంద్రగ్రహణం

ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం



2లో

వేసవి డిమాండ్‌కు అనుగుణంగా

## విద్యుత్ ప్రణాళిక

- ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,మార్చి 03 :** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుం దని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. మిగతా2లో...

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో
# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

- వార్డు సభ్యులు మొదలు మేయర్ల వరకు అందరూ పాల్గొనాల్సిందే
- జిల్లా కేంద్రాల్లో వారికి మెటీరియల్‌లో ఒకరోజు శిక్షణ
- సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి
- సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్ ద్వారా అమలు
- సాంకేతికతో అనర్హులను గుర్తించాలి
- మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి
- 99 రోజుల ప్రణాళికపై పలు సూచనలు
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



**హైదరాబాద్,మార్చి 03 :** 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ‘ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక‘ కార్యక్రమానికి సంబంధించిన ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేంనరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు.పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..సోలార్ విద్యుత్ వినియోగాన్ని మిగతా2లో...



## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు...?

మోడీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట

మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, 03 :** అమెరికా-ఇజ్రాయిల్- ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మిగతా2లో...

## రాజ్యసభ రేసులో నలుగురు
# బిసి నేతలు

- ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్



**హైదరాబాద్,మార్చి 03 :** రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు మిగతా2లో...

## మూడు వారాల్లోగా ఇబ్రహింపట్నం
# మున్సిపల్ ఎన్నిక

రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు




**హైదరాబాద్,మార్చి 03 :**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక పక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది

## రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి

మొత్తం 9మంది అభ్యర్థులను ప్రకటించిన పార్టీ



**న్యూఢిల్లీ,మార్చి 03 :** ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,-ఛత్తీస్‌గఢ్ నుంచి మిగతా2లో...



2లో

పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న
## పశ్చిమాసియా

● ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు ● టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి ● కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన ● ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

## తెలంగాణలో అప్పు చేయకుండా
# పూటగడవని స్థితి..?

● ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం

● ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

● సిఎం రేవంత్‌కు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ




**హైదరాబాద్,మార్చి 03 :** అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## ఇరాన్ చర్చల ప్రతిపాదన

**న్యూయార్క్,మార్చి 03 :** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలకు సిద్ధమని ఇరాన్ నేతలు చెప్పారని.. అయితే, ఇప్పటికే ఆలస్యమైందని చెప్పినట్టు పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వంతోపాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలన్నీ తుడిచిపెట్టుకు పోయినట్టు తెలిపారు. ఈ మేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో వచ్చిన ఓ కథనాన్ని ట్రంప్ ఖండించారు. ఆ పత్రిక అభిప్రాయంతో ఏకీభవించడం లేదన్నారు. అమెరికా ఆయుధ నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఎక్కువ కాలం యుద్ధం కొనసాగితే అవి నిండుకునే ప్రమాదం ఉందన్న వార్తలను అధ్యక్షుడు తోసిపుచ్చారు. మధ్యస్థ, ఉన్నతస్థాయి ఆయుధాలు అపరిమిత సంఖ్యలో ఉన్నాయని, అవి చాలా శక్తిమంతమైనవన్నారు.ఇరాన్‌తో ఘర్షణల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమవద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నాయని పోస్టు పెట్టారు. విజయవంతంగా ఎప్పటికీ యుద్ధం చేస్తూనే ఉండగలమని రాసుకొచ్చారు. అమెరికా కోసం ఉన్నతశ్రేణి ఆయుధాలను ఇతర దేశాల్లో కూడా నిల్వ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన ఆయుధాల నిల్వలను సరిగా నిర్వహించలేదని, ఉక్రెయిన్‌కు భారీఎత్తున అధునాతన ఆయుధాలను పంపారని విమర్శించారు. 'అదృష్టవశాత్తూ నా తొలివిడత పాలనలోనే మిలిటరీని మెరుగుపర్చాను. అమెరికా వద్ద నిల్వలు భారీ విజయాలు సాధించేంతగా ఉన్నాయి' అని తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. ఇరాన్‌పై దాడుల గురించి కాంగ్రెస్ (అమెరికా చట్టసభలు)కు ట్రంప్ అధికారికంగా వెల్లడించారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దేశ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు అధ్యక్షుడు సమర్థించుకున్నారు. అలాగే రానున్న 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాము ఇప్పటివరకు పెద్ద దాడులే చేయలేదని వ్యాఖ్యలు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సభల్లోనూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సుప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లబ్ధిదారులవివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్ధిని ప్రజలకు వెల్లడించాలని సిఎం కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వమెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలు ప్రభుత్వ మెడికల్క ళాశాలలకేరిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వపథకం లబ్దిదారుల ముఖ గుర్తింపు చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ది జరగాలి. అదే సమయంలోఅనర్హులు లబ్ది పొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగాం అని అన్నారు. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ది పొందారు. రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలుబస్సులు, ఇతర వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలుసక్రమంగా నిర్వహించాలి. ఆర్టీసీ బస్సుడ్రైవర్లతో పాటు లారీలు, ఇతర సరకురవాణావాహనాలడ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలునిర్వహించాలి.రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదంజరిగేస్థలాలవివరాలు తెలుసు కునేందుకు వాట్సాప్ నంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతర జాగ్రత్తలు తీసుకోవడం చేయాలని సిఎంసూచించారు. ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొనిజరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలన్నారు. మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి. అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. మూడు కార్పొరేషన్ల తో పాటు నగరాలు, పట్టణాల్లోనివర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్స్‌హాస్టళ్లవివరాలునమోదు చేసుకోవాలి. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలి. వాటి యాజమాన్యాల కు జవాబుదారీతనం ఉండాలి... పాఠశాలలు, కళాశాల ల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యతవహించాలి.. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లోస్జబెక్ట్‌టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ భూసార పరీక్షలు చేపట్టి సకాలంలోరైతులకు వాటి సమాచారంఅందజేయాలి.. ఏ భూమిలో ఏ పంట బాగా పండుతుంది అనే విషయంరైతులకుతెలియజేయాలి.. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా అన్నదాతలను ప్రోత్సహించాలి...పంట మార్పిడి, పంటల వైవిధ్యత ప్రయోజనాలను వివరించాలి.. యూరియా యాప్‌లో కొంత గందరగోళంఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దానిని సులువుగా వినియోగించేలా మార్పులు చేయాలి.. నానో యూరియా ఉపయోగాలను క్షేత్రస్థాయిలో యాప్‌దర్శన ద్వారా రైతులకు చూపించాలి...వ్యవసాయ శాఖ, పౌర సరఫరాలశాఖ పరస్పరం సమన్వయం తో ముందుకు సాగాలి. పంటలు వేసే మొదలు పంట ఉత్పత్తుల అమ్మకం వరకు సరైన కార్యాచరణ ప్రణాళిక ఉంటేనే ఇబ్బందులు ఎదురుకావు. ఈ విషయంలో ఈ రెండు శాఖలు పరస్పర సహకారంతో ముందుకుసాగాల్సి ఉందన్నారు. కలెక్టర్లుతమతమ జిల్లాల్లో పంటల వైవిధ్యతకు ఉన్న అవకాశాలపై నివేదిక సమర్పించాలన్నారు.

## పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

**టెహ్రాన్,మార్చి 03 :** ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమా సియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరు స బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమా సియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకు పడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపా యాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్య ప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళ వారం ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు.

## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి..?

(మొదటి పేజీ తరువాయి)

కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్- నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ - ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు.

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు



(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్దాం తం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించా మని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్దాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామై నా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశా మని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## కనువిందు చేసిన చంద్రగ్రహణం

**న్యూఢిల్లీ,మార్చి 03 :** ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాల్లో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చంద్రగ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలు ప్రారంభమయ్యింది. సాయంత్రం 4.34 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడింది. 5.33 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం వీడింది. అయితే, 6.47 గంటలకు గ్రహణం వీడుతుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపించిన ఈ సంపూర్ణ చంద్రగ్రహణం మన దేశంలో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే కనిపించింది.

## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు...?

(మొదటి పేజీ తరువాయి)

మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం అని అన్నారు. భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం,మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం, వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

## రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మీవర్మ,-హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులియాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకుముందు బిహార్‌లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభాగం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మీ వర్మ ఛత్తీస్‌గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

- ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్

**మహబూబ్‌నగర్,మార్చి 03 :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టడంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. విచారణ అనంతరం బాధ్యులైన నలుగురిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేసింది. జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు. రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ విషయం తెలిసి బంధువులు కూడా అక్కడకు చేరుకున్నారు. ఈ క్రమంలో మార్చురీలో కుక్కల శబ్దం రావడంతో దగ్గరికి వెళ్లి చూసిన బంధువులకు ఓ కుక్క మృతదేహాన్ని పీక్కుతినడం కనిపించింది. కుటుంబీకులు ఈ ఘటనను వీడియో తీసి, సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఇంత ఘోరమైన పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతదేహాలను భద్రపరచడానికి ఫ్రీజర్లు లేకపోవడం, సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగినట్టు తెలుసింది. దవాఖాన వైద్యులు, సిబ్బంది వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

## కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు



**హైదరాబాద్,మార్చి 03 :** రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో హోలీ కొత్త ఆశలు, విశ్వాసాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరి నడుమ ప్రేమాభిమానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకున్నది అని కేసీఆర్ అన్నారు. ఆకులు రాలే శిశిరం నుంచి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ, ప్రకృతిలో నూతనత్వానికి సూచకంగా హోలీ నిలుస్తుందని కేసీఆర్ తెలిపారు. ఆశలు అడుగంటి ఉన్న తెలంగాణ ప్రజల్లో, కొత్త ఆశలు విశ్వాసాలు తిరిగి పుంజుకోవాలని, ప్రజల నడుమ మరింతగా సహోదరతత్వం పెంపొందాలని హోలీ సందర్భంగా కేసీఆర్ ఆకాంక్షించారు.

## బౌద్ధ స్తూపన్ని దర్శించిన బౌద్ధ బిక్షవు, బంతే దీక్షభూమి బుద్ధగయా.




**నేలకొండపల్లి/ఖమ్మం /మార్చ్ 03/(పీపుల్స్ న్యూస్ )**మగా పౌర్ణమి (హోలీ )సందర్భంగా, విశ్వ శాంతి ధర్మ యాత్ర ప్రారంభించారు,యుద్దాల వలన ప్రపంచ శాంతికి భంగం వాటిల్లుతుంది అని సర్వ మతాలు శాంతిని బోదించాలని,శాంతి యుత జీవనం బుద్దుని యొక్క ఆకాంక్ష అని, జీవుల పట్ల శాంతి, దయ కలిగివుండాలని, మానసికంగా దృడంగా, ఆనందంగా, ఆరోగ్యంగా, ఉండాలంటే, జీవజాతులతో సమన్వయముగా ఉంటేనే సాధ్యం అని, ధ్యానం అన్ని మానసిక రుగ్మతలను నయం చేస్తుందని,బౌద్ధ క్షేత్రాలు జ్ఞానానికి, శాంతికి సాంకేతలుగా నిలుస్తాయని తెలియజేసారు, కనీస అవసరాలు లేకపోవడం చాలాబాధాకరం అని తెలియజేసారు,అన్ని చెట్లను తొలగించడం వలన నీడ, ఆహ్లాదకర వాతావరణం కోల్పోయమని, అధికారులు త్వరగా గెస్ట్ హౌసెని ప్రారంభించాలని, సందర్శకులకు వాష్రూమ్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలనీ తెలియజేసారు

## మైనర్స్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ : ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**సూర్యాపేట జిల్లా :**సూర్యాపేట పట్టణ కేంద్రంలో మంగళవారం 60 ఫీట్ల రోడ్డు నందు మైనర్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేసిన సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు. మైనర్ డ్రైవింగ్ అదుపు చేయడంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంబంధించి యువత బంగారు భవిష్యత్తు కోల్పోతుందని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి మైనర్లకు వాహనా లు ఇవ్వవద్దని మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టు కోవాలన్నారు, వాహనాలు సీజ్ చేయటం మీ కాకుండా తల్లిదండ్రులకు జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు.

## ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కి గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

**ఎన్టీఆర్ జిల్లా మార్చి 3** జగయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కి గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ, దేవాలయ ఆస్తులను పరిరక్షించాలని మరియు అర్చకులపై దాడి చేసిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు ఈ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను స్పందిస్తూ, సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అర్చకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జగ్గయ్యపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ సుజాత పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు

. **ఎన్టీఆర్ జిల్లా మార్చి 3** జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తూ ఈరోజు పదవీ విరమణ పొందిన లక్ష్మి.సుజాత గౌరవార్థం నిర్వహించిన కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , వారి సతీమణి శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు శ్రీరాం చిన్న జయరాముడు (జయ) , వారి సతీమణి రత్న కూడా హాజరై ప్రిన్సిపల్ సుజాత ని శాలువాతో సత్కరించి, ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తు నిర్మాణంలో గురుకుల పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా సుజాత తమ పదవీకాలంలో పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసి, అనేక బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి మార్గదర్శకత్వం అందించి ఆదర్శ ప్రిన్సిపల్‌గా నిలిచారని ప్రశంసించారు. ఇటీవల ఆమెకు లభించిన "ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు" ఆమె సేవలకు నిదర్శనమని పేర్కొంటూ, ఇది జగ్గయ్యపేటకు గర్వకారణమని అభినందించారు. ఆమె భవిష్యత్ జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు.

## ఏలూరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన స్థానిక బిడి కాలనీకి చెందిన బొంతు దుర్గాప్రసాద్, షేక్ అహ్మద్, చిట్టి ఆంజనేయులు భౌతిక కాయాలను సందర్శించి నివాళి అర్పించిన ఎమ్మెల్యే బడేటి చంటి.

**ఏలూరు, మార్చి 03.** ఏలూరులోని ప్రభుత్వాసుపత్రి మార్చురీ వద్ద ఉంచిన వారి మృతదేహాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఇదేసమయంలో అక్కడ గుండెలవిసేలా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ముగ్గురి కుటుంబాల సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చంటి,,, వారిని ఓదార్చారు. వారి కుటుంబాల వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. వారి పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా కల్పించడమే కాకుండా తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయలను అందించి, వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు పెంచాలి

### బడ్జెట్లో వారి సంక్షేమానికి ఐదు శాతం కేటాయించాలి
### బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు



**ఖమ్మం /మార్చి 03/(పీపుల్స్ న్యూస్ )**కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో దివ్యాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలని, పెన్షన్ రూ.6 వేలకు పెంచి వెంటనే అమలచేయాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధానకార్యదర్శి బొడ్డు బాబురావు ఒక ప్రకటనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దివ్యాగుల సంక్షేమానికి రూ.1669.72 కోట్లు మాత్రమే కేటాయించటం దుర్మార్గమని మండిపడ్డారు. నిధుల కేటాయింపుల విషయంలో కేంద్రం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఆయన ఖండించారు. 2026.27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో దివ్యాంగుల సంక్షేమానికి నిధుల కేటాయింపు పెంచాలని ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేయూత పెన్షన్స్ పెంపు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించి, పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 26 నెలలు పూర్తవుతున్న పెన్షన్స్ పెంచకపోవటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సహాయ పరికరాల పంపిణి కోసం లబ్దిదారుల జాబితాలు తయారు అయ్యాయని ఎందుకు పరికరాలు పంపిణి చేయడం లేదని బొడ్డు బాబురావు ప్రశ్నించారు.

బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలంటు డిమాండ్

2024--25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పరికరాలు పూర్తిస్థాయిలో పంపిణి చేయకుండానే 2025--26 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని, అర్హులైన వారికి ఖచ్చితంగా ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.

విబి--జీ రామ్ జీ బిల్లు రద్దుచేసి చట్టాన్ని సక్రమంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్టంలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సమస్యల పరిష్కారం కోసం దివ్యాంగ్యులందరూ ఏకతాటి పైకి రావాలని పిలుపు నిచ్చారు.

# ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

### ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.




**నేలకొండపల్లి/ఖమ్మం/ మార్చ్3/ :**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం ను మంగళవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయిన మాట్లాడారు..... ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు. 2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా వి బీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి 500 ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు. ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాద్రి వెంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న, గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, ముత్యాల వెంకటేశ్వరరావు, నూక వేంకటేశ్వరరావు,మరికంటి రాములు,పెద్దపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఈనెల 31 వరకు జరుగు ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి: సూర్యాపేట డిఎంహెచ్వో డా.పెండెం వెంకట రమణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి :** జిల్లాలో నీటి నుండి మర్చి 31వరకు వరకు వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పెండెం వెంకట రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాలందు మహిళల వైద్య నిపుణులు, (గైనకాలజిస్ట్) పిల్లల వైద్య నిపుణులు,జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్ నిపుణులు,కంటి వైద్య నిపుణులు,పంటి వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి కి అవసమైన వైద్యం అందిం చడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలు మన జిల్లా యందు గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయటం జరుగు తుందనీ,ఈ శిబిరాలకు మహిళలు, వయోవృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధ పడు వారు, కంటి చూపు సమస్యలు ఉన్న వారు, పంటి నొప్పితో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆవాసాల దగ్గరగా ఉన్న శిబిరాలకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు,పారామెడికల్ సూపర్వైజరీ అధికారులు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు తమకు కేటాయించిన ప్రాంతాల నుంచి చికిత్స అవసరమైన వారిని శిబిరాలలో చికిత్స పొందేలా చూడాలని ఆదేశించారు. ఈ శిబిరాల ద్వారా తమ ప్రాంత వాసులు పాల్గొనేలా నాయకులు,సామాజిక కార్యకర్తలు, పాత్రికేయ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఆరోగ్య వంతమైన తెలంగాణ గల ప్రభుత్వ లక్ష్యం కోసం జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ఆరోగ్య సూర్యాపేట జిల్లా గా చేయుటకు అందరూ తమ వంతు సహాయ సహకారాలను అందించి ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

# ఆపదలో అభయహస్తం..పేదల పెన్నిధి చంద్రన్న.!

### -కూటమి ప్రభుత్వంలో పేదవాడి ఆరోగ్యానికి భరోసా
### -బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కుప్పాల వెంకటసుబ్బయ్య





**సిద్ధవటం,మార్చి 3** ఆపదలో ఉన్న పేదవాడికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపర భగీరథుడిలా అభయమిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య కొనియాడారు. మాజీ మంత్రి,ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య,పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ చొరవతో రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం సిద్ధవటం మండల పరిధిలోని బొగ్గిడివారి పల్లి పంచాయతీ ఆకురోపల్లె గ్రామానికి చెందిన గాలి సుబ్బయ్యకు రూ.1,49,193 అదేవిధంగా కొత్త మాధవరం గ్రామానికి చెందిన కందల చిన్న రోశయ్యకు రూ.40,500 వేలను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. "చంద్రబాబు నాయుడుకి పేదల కష్టాలు తెలుసు. ఖరీదైన వైద్యం సామాన్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతో,దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ మానవతా దృక్పథంతో తక్షణమే సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పారదర్శకతతో ఈ నిధులు నేరుగా బాధితులకు చేరుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఒక వైపు..సంక్షేమం మరో వైపుగా నవ్యాంధ్రను చంద్రబాబు నాయుడు ప్రగతి పథంలో నడిపిస్తున్నారని వెంకటసుబ్బయ్య వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది పేదవాడి గుండె చప్పుడు అని,ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తను,సామాన్యుడిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితుల వివరాలను సేకరించి, వారికి ప్రభుత్వం నుండి తగిన సహాయం అందేలా కుప్పాల వెంకటసుబ్బయ్య చేస్తున్న కృషిని స్థానికులు అభినందిస్తున్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమ కష్ట కాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,సహకరించిన కుప్పాల వెంకట సుబ్బయ్యకు జీవితాంతం రుణపడి ఉంటామని భావోద్వేగంతో తెలిపారు.

# విజయవాడలో కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఆత్మ ఛైర్మన్ చిక్కం సుధకు ఉమెన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ మహిళా కీర్తిరత్న జాతీయ పురస్కారం లభించింది

**విజయవాడ, మర్చి 03.** అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ మంగళవారం సాయంత్రం విజయవాడ బెంజ్ సర్కిల్ లోగల సర్వోత్తమ గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఈ ప్రధానం జరిగింది. ముందస్తు కార్యక్రమంలో భాగంగా జరిగిన ఉమెన్ ఆఫ్ ఎక్స్లెన్స్ "మహిళా కీర్తి రత్న జాతీయ పురస్కారం" డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం కు చెందిన ఆత్మ ఛైర్మన్, శ్రీశ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా కార్యదర్శి, సేవాశిరోమణి చిక్కం సుధకు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా పురస్కారం అందుకున్నారు.. శ్రీ శ్రీ కళావేదిక సి ఈ.వో "కళా రత్న " కత్తి మండ ప్రతాప్ కుమార్ , శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.. ఈశ్వరీ భూషణం , అంతర్జాతీయ మహిళా శిల్పి శిల్ప కళారత్నం బి. దేవికారాణి ఉదయార్ జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన "మహిళా కీర్తి రత్న" అవార్డును విజయవాడ లో మంగళవారం అందజేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను గుర్తించి జాతీయ స్థాయిలో ఈ అవార్డును చిక్కం సుధకు అందజేసినట్లు శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ తెలిపారు . తనను ఈ అవార్డుకి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ కు, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం , శ్రీశ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహామూర్తి, కన్వీనర్ బి వి సత్యనారాయణ లకు సుధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# రామోజీ ఫిల్మ్‌సిటీలో మార్చి 14న సినీ మ్యాజికల్ గ్లో రన్




**హైదరాబాద్ :** ప్రపంచ ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్ సిటీ వేదికగా మార్చి 14వ తేదీన నిర్వహించనున్న సినీ మ్యాజికల్ గ్లో రన్? అనేది ఒక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ కూచిపూడి కళాకారిణి దీపికారెడ్డి అన్నారు. రన్?కు సంబంధించిన జెర్సీ, విజేత పతకం ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఆర్ఎఫ్‌సీలోని సితారలో సందడిగా నిర్వహించారు. జయాపజయాలతో సంబంధం లేకుండా: కార్యక్రమంలో దీపికా రెడ్డితో పాటు అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతి సురేఖ వెన్నం పాల్గొని జెర్సీ, పతకాన్ని ఆవిష్కరించారు. దీపికారెడ్డి మాట్లాడుతూ.. జయాపజయాలతో నిమిత్తం లేకుండా పాలుప ంచుకొనే ఈ పరుగులో ప్రతి ఒక్కరూ విజేతలేనని అన్నారు. 'రామోజీ ఫిల్మ్‌సిటీకి రావడం ఎంతో ఆనందంగా ఉంది. మహిళా దినోత్సవం సందర్భంగా ఇక్కడ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో ఒకటే గ్లో రన్. ఇందులో ఎవరైనా భాగస్వామ్యులు అవ్వొచ్చు. దీనిలో 3కే, 5కే, 10 విభాగాల్లో పాల్గొనవచ్చు. గెలుపు, ఓటమి పక్కకు పెడితే ప్రయత్నించడం ఎంతో ముఖ్యం కనుక అందరూ మీ పేర్లను ఎన్?రోల్? చేసుకోండి. నడక ఆరో గ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. 14 మార్చి సాయంత్రం ఈ రన్ ప్రారంభమ వుతుంది. ఇక్కడ కాలుష్య రహిత వాతావరణంలో ఈ కార్యక్ర మం జరుగుతుంది. కనుక అందరూ పాల్గొనండి. మీతో పాటు మీ ఇంట్లో వాళ్లనూ తీసుకురండి.' – దీపికారెడ్డి, కూచి పూడి కళాకారిణిక్రీడాకారిణి జ్యోతి సురేఖ మాట్లాడుతూ.. ప్రశాం తమైన మనసు, శారీరక ఆరోగ్యం కోసం పరుగును జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమ విశేషాలను రన్ డైరెక్టర్ అభిషేక్ మిశ్రా వివరించారు. లాగిన్ అవ్వండి ఇలా: ఈనెల 14 సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించే 3కె, 5కె, 10కె విభాగాల్లో తొలిసారి పరుగులో కుటుం బాలు, అనుభవ జ్ఞులైన రన్నర్‌లు పాల్గొనవచ్చని వివరించారు. కార్యక్రమంలో హెల్తీయాన్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ప్రభు, రెనోవా హాస్పిటల్స్ సీఈవో రవీంద్రనాథ్, రామోజీ ఫిల్మ్‌సిటీ మార్కెటింగ్ విభాగం వైస్‌ప్రెసిడెంట్ ఏవీ రావు పాల్గొన్నారు. పరుగులో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎల్బీనగర్ నుంచి ఉచిత రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

# సోషల్ మీడియాలో అసభ్యకర కామెంట్లు.. పోలీసులను ఆశ్రయించిన రేణు దేశాయ్




**హైదరాబాద్ :** సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వరుస వేధింపుల నేపథ్యంలో టాలీవుడ్ నటి, సామాజిక కార్యకర్త రేణు దేశాయ్ సంచలన నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా తన వ్యక్తిగత జీవితం, పిల్లల భవిష్యత్తు మరియు తను చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలపై కొందరు నెటిజన్లు అత్యంత దారుణమైన రీతిలో అసభ్యకర వ్యాఖ్యలు చేస్తుండటంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిధి దాటి ప్రవర్తిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె సైబరా బాద్ సైబర్ క్రైమ్ డీసీపీని స్వయంగా కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా తనపై అత్యంత అసభ్య పదజాలంతో దాడులు చేస్తున్న నాలుగు నిర్దిష్ట సోషల్ మీడియా ఖాతాలను గుర్తిం చిన రేణు దేశాయ్, వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలను పోలీసులకు సమర్పించారు. సెలబ్రి టీల వ్యక్తిగత విషయాలను సాకుగా చూపుతూ సామాజిక మాధ్యమాల్లో వేధించడం సరికాదని, ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణ వాసులు.. ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంతో కుటుంబ సభ్యుల్లో భయం



**హైదరాబాద్ :** తెలంగాణ నుంచి లక్షలాది మంది జనం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఇక్కడ చేయడానికి పనుల్లేక, చేసిన పనులకు సరైన డబ్బులు రాకపోవడంతో.. విదేశాలకు వెళ్లి కష్టపడితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో చాలా మంది వెళ్తున్నారు. అక్కడికి వెళ్లిన వారు బాగా సంపాదిస్తుండటంతో ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులు, తెలిసిన వాళు కూడా ఆయా దేశాలకు వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరాన్, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో భారీ సంఖ్యలో భారత్ నుంచి వెళ్లిన వాళ్లు ఉన్నారు. అందులో ఒక్క తెలంగాణ నుంచే దాదాపు 15 లక్షల మంది ప్రజలు ఈ గల్ఫ్ దేశాల్లో రకరకాల పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో అక్కడ ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది. అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం ప్రకటించగా.. ఈ దాడులు మొత్తం గల్ఫ్ దేశాలకు అంటున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఉన్న తెలుగువారి భద్రతపై తెలుగు రాష్ట్రాల్లోని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇక తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణవాసులు ఉండగా.. అందులో 9 లక్షల మంది ఉత్తర తెలంగాణకు చెందినవారే ఉండడం గమనార్హం. ఇక సౌదీ అరేబియా, దుబాయ్, షార్జా, అబుదాబీ, ఒమన్, ఖతార్, బహ్రె యిన్, కువైట్ దేశాల్లో మొత్తంగా 90 లక్షల మంది భారతీయులు ఉండగా.. అందులో 15 లక్షల మంది తెలంగాణ, మరో 15 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇక ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 2.5 లక్షల మంది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మరో 2 లక్షల మంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 1.5 లక్షల మంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఇక సిద్దిపేట జిల్లాకు చెందిన 15 వేల మంది పలు రకాల పనులు చేస్తున్నారు. ఒక్క ఇజ్రాయెల్‌లోనే నిజామాబాద్ జిల్లా నుంచి 700 మంది పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు యూఏఈ, ఒమన్ వంటి దేశాల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇజ్రాయెల్, అమెరికా దేశాలపై కోపంతో.. గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. దీంతో ప్రస్తుతం గల్ఫ్ నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే గత రెండు రోజులుగా వలస కార్మికులు మొత్తం బంకర్లలోనే తలదాచుకుంటున్నారు. నిత్యం సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం వరకు బాంబుల శబ్దాలు దద్దరిల్లిపోతున్నాయని.. బంకర్లలో దాక్కొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నట్లు అక్కడి ఉన్నవారు తమ కుటుంబ సభ్యులకు చెబుతున్నారు. వారు అక్కడ క్షేమంగానే ఉన్నట్లు చెప్పినా.. ఇక్కడ ఉన్న వారు మాత్రం భయం గుప్పిట్లోనే జీవిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇక మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు వలస కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం తరఫున చేయాల్సిన సాయాన్ని చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో ఉన్నవారిని రక్షించేందుకు అన్ని చర్యలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా వెల్లడించారు.

# పరిపాలన చేస్తున్నవా పరాచకాలు ఆడుతున్నవా



**హైదరాబాద్ :** ఇది దోపిడీ ప్రభుత్వం.. బాధ్యత లేని ప్రభుత్వమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్‌కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కలెక్టర్లకైనా సమాధానం చెప్పాలె. శారదా పీఠం దగ్గర భూములు గుంజుకుంటమని చెప్పి నోటీసులు ఎట్ల ఇస్తవు.. గుంజుకోవడానికి బుల్డోజర్లను ఎట్లా పంపుతవని ప్రశ్నించా రు. తెల్లవారు జామునే హరీష్ రావు పోయిన తర్వాత తప్పయిపోయిందని ఎట్లా రిట్రీట్ అయితవు. టీ హబ్‌లో, టీ వర్క్స్‌లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పెట్టొచ్చునని జీవోలు ఎట్ల ఇస్తవు.. మళ్లా పొద్దుగాళ్ల సిటిజన్లంతా గగ్గోలు పెట్టగానే.. మేం తప్పు చేశామని రిట్రీట్ అయితవ్.. పరిపాలన చేస్తున్నవా.. పరాచకాలు ఆడుతున్నవా..? నీకు పరిపాలన చేతకావడం లేదనడానికి ఇది నిదర్శనం. నీకు పరిపాలన మీద పట్టు లేదనడానికి నిదర్శనమిది. పరిపాలనను రివ్యూ చేసేందుకు సోయి లేదనడానికి ఇవన్నీ నిదర్శనమన్నారు ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్‌కుమార్. ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడి దోపిడీ. లగచర్లలో విధ్వంసం, ఖమ్మం వెలుగుమట్లలో విధ్వంసం, గాంధీ విగ్రహం పేరు మీద దోపిడీ, విధ్వంసం.. రూ.5 వేల కోట్లతో లక్షన్నర కోట్ల రూపాయల ప్రాజెక్టు అని అదానీకి కట్టబెట్టి అక్కడ దోపిడీ చేయాలా..? మళ్లా ఇండ్లను విధ్వంసానికి గురి చేయాలా..? ఏం పాపం ఇది.. పండుగ పూట ఇలాంటి పరుషమైన పదజాలంతో మాట్లాడటానికి నాకు కొంత సంశయమనిపించినప్పటికీ కూడా తప్పక మాట్లాడుతున్నానంటూ చెప్పుకొచ్చారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు




**హైదరాబాద్ :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగ ళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోన వకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపిం చకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .

# బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం లేదు




**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిం దే. ఈ పథకంలో భాగంగా మహిళలు.. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిం చింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఓ వార్త సోషల్ మీడియాలో బాగా చక్కర్లు కొడుతోంది. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు అందరికీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నట్లు మీడియా, సోషల్ మీడియాలో వార్త వైరల్ అవుతోంది. ఈ వార్తపై తాజాగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) క్లారిటీ ఇచ్చింది. సోషల్ మడియాలో జరుగుతన్న ఆ ప్రచారం మొత్తం ఫేక్ అని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం తేల్చి చెప్పింది. దివ్యాంగులందరికీ బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణం కల్పిస్తూ తెలం గాణ ప్రభుత్వం ఎలాంటి కొత్త ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. ఇటీవల వివిధ సోషల్ మీడియాలో ఆర్టీసీ బస్సుల్లో దివ్యాం గులకు సంబంధించి వస్తున్న వార్తలను ఖండించింది. ఇలాంటి తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేసి.. ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తీవ్ర హెచ్చ రికలు చేసింది. రాష్ట్ర ప్రజలు ఇలాంటి పుకార్లను నమ్మొద్దని తెలిపింది. ప్రభుత్వం ఏదైనా కొత్త నిర్ణయం తీసుకుంటే.. దాన్ని పత్రికా ప్రకటన ద్వారా టీజీఎస్‌ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా వెల్లడిస్తామని తేల్చి చెప్పింది. తెలంగాణలోని దివ్యాంగ పురుషులకు కూడా ఆర్టీసీ బస్సుల్లో పూర్తిగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందంటూ వార్తలు వైరల్ అయ్యాయి. రాష్ట్రంలోని పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోపు ఏ ప్రాంతానికైనా ఫ్రీగా ప్రయాణించవచ్చని అందులో ఉంది. అంతర్రాష్ట్ర పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో తెలంగాణ సరిహద్దు వరకు దివ్యాంగులైన పురుషులు ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరిగింది. దీంతో ఆర్టీసీ అధికారులు అదంతా అబద్ధం అంటూ వివరణ ఇచ్చారు.

# వన్యప్రాణుల సంరక్షణకు అడవులే ఆధారం

**మెదక్ రూరల్, మార్చి 03 :** వన్యప్రాణుల మనుగడకు అడవులు అత్యంత కీలకమని, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహమ్మద్ జలీల్ పిలుపునిచ్చారు. మంగళవారం 'వన్యప్రాణి దినోత్సవాన్ని' పురస్కరించుకుని మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి గ్రామ పంచాయతీలో అటవీ శాఖ, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, వన్యప్రాణులకు సురక్షితమైన ఆవాసాన్ని కల్పించడానికి చెట్లు నాటడం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత గ్రామస్థులపై ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానస రాములు, ఉప సర్పంచ్ మహేష్, ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ శ్రీహరి, బీట్ ఆఫీసర్లు శోభారాణి, గబ్బర్ సింగ్, ధనలక్ష్మి, మరియు హరిత అధికారులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు రూప విజయ్, నర్సింలు, మహేష్, సోనీ ప్రియా, సావిత్రి, నర్సింలు, మధు గౌడ్, సత్తెమ్మ, పోచ గౌడ్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దారుణం



**మహబూబ్ నగర్ :** జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దారుణమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మార్చురీ గదిలో మృతదేహాన్ని( కుక్క పీక్కుతినడం వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యా నికి నిదర్శనమని ఆరోపించారు. ఆసుపత్రిలో అడుగ డుగునా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నా రు. జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ,వంద పడకల ఆసుపత్రిని,నూతనంగా నిర్మించిన మార్చు రీ బిల్డింగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చురీ గదిలో ఫ్రీజర్లు లేవని, మృతదేహాలను స్ట్రెచర్ పై కాకుండా నేలపై పెట్టడం దురదృష్టకరమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను పట్టించుకోవడం లేదని వెల్లడించారు. కనీస సౌకర్యాలు కల్పించక హాస్పిటళ్లు దీనావస్థకు చేరుకుంటున్నాయని వివరించారు. వసతులు లేవు. మందులు లేవని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పిటళ్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, కొత్త హాస్పిటల్స్ నిర్మించాం. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించామని వెల్లడించారు. పాత రోజులు తెస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందన్నారు. కొత్త హాస్పిటల్‌లో 2024 జూన్ లోనే మార్చురీ బిల్డింగ్ కంప్లీట్ అయినా వాడుకోలేదని పేర్కొన్నారు. మార్చురీని ఎందుకు మార్చలేదని, పాత దాంట్లో ఫ్రీజర్,స్ట్రెచర్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలన గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, జడ్చర్లలో స్థలాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం సొంత జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇన్‌ఛార్జ్ గా ఉన్న జిల్లాలో ఇంతటి దుస్థితి నెలకొనడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రజలు సమస్యను వివరిస్తే వారిపైనే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు.

# మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో మరో అడ్డంకి.. జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో కేసు నమోదు



తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు అడుగ డుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. మూసీ పరివాహక ప్రాం తాల్లో ఉన్న జనాలను బలవంతంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖాళీ చేయిస్తోందని.. ఇప్పటికే స్థానికులు, ప్రతిపక్షాలు తీవ్ర ఆరోప ణలు చేశాయి. అదే సమయంలో మూసీ ఒడ్డున గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా భారీ మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని.. దానికోసం భారీగా అక్కడ కూల్చివేతలు జరుగు తున్నాయని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యం లోనే తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది. మూసీ నది ఒడ్డున ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా.. భారీగా చెట్లను నరికివే స్తున్నారంటూ ప్రముఖ మానవ హక్కుల లాయర్ ఇమ్మనేని రామరావు.. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించారు. మూసీ నది అభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై జాతీయ మానవ హక్కుల కమిషన్?లో లాయర్ ఇమ్మనేని రామారావు కేసు నమోదు చేశారు. మూసీ ప్రాజెక్టు పేరు చెప్పి.. ఆ నది చుట్టు పక్కల పర్యావరణ విధ్వంసం జరుగుతోందని.. దీన్ని అడ్డుకో వాలని విజ్ఞప్తి చేశారు. మూసీ పరివాహకంలో ఉన్న లంగర్ హౌస్, నార్సింగి, రాందేవ్‌గూడ ప్రాంతాల్లో ఎలాంటి సమగ్ర అధ్యయనం లేకుండానే.. ఎప్పటి నుంచో ఉన్న వేలాది మహా వృక్షాలను నరికేస్తున్నారని ఫిర్యాదులో వెల్లడించారు. చెట్లను తొలగించడం వల్ల పర్యావరణ, సామాజిక ప్రభావంపై ఎలాంటి సోషల్ ఇంపాక్ట్ స్టడీ చేపట్టకుండానే ప్రభుత్వం పనులను ప్రారంభించిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మూసీ నది తీరాన్ని తీవ్రంగా ధ్వంసం చేస్తున్నారని.. దాని వల్ల ప్రజల జీవనాధారంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే చెట్ల నరికివేతను వెంటనే ఆపాలని.. ప్రాజెక్ట్ అమలు సంస్థ అయిన మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈవీ నరసింహా రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీని లాయర్ ఇమ్మనేని రామారావు కోరారు. అదే సమయంలో పర్యావరణానికి హాని చేసే పనులను ఆపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కారణంగా ప్రభావితం అయ్యే కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని పేర్కొన్నారు. లాయర్ ఇమ్మనేని రామారావు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న హెన్ఎచ్?ఆర్?సీ.. కేసు నమోదు చేసి దర్యాప్తును మొదలుపెట్టింది. పర్యావరణాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్న ఇమ్మనేని రామారావు.. మూసీ తీరాన్ని రక్షించేందుకు చట్టపరంగా తమ పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

# 'ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి'



**కోదాడ, మార్చి 03 :** రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఉద్యమకారులకు గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడు గుండెపంగు రమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడలో ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావం కోసం జిల్లాలో ఎంతోమంది ఉద్యమకారులు జైలు జీవితం గడిపారని వారి సంక్షేమం కోసం ఈ ఫోరం కృషి చేస్తుందని తెలిపారు. డాక్టర్ శ్రీనివాసరావు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఉద్యమ కాలంలో జిల్లా వ్యాప్తంగా రహదారుల దిగ్బంధం, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హామీలు నెరవేర్చేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తానని పేర్కొన్నారు.

# అవయవదానాలపై పెరిగిన స్పందన.. ఆరో స్థానంలో ఏపీ: మంత్రి సత్యకుమార్




**అమరావతి, మార్చి 3:** అవయవదానంలో రాష్ట్రానికి ఆరో స్థానం లభించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా అవయవదానాల్లో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. (మంగళవారం) జీవన్ ధాన్ కార్యకలాపాలపై మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల్లో రాష్ట్రంలో 64 మందికి కొత్త జీవితం లభించిందని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది అవయవదానాలపై స్పందన గణనీయంగా పెరిగిందన్నారు. యువత, మధ్య వయస్సు వారిలో అవయవదానం పట్ల అవగాహన పెరుగుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు.అవయవాల కోసం వేచి ఉన్న 5000 మందిలో 50 ఏళ్ల లోపు వారే అత్యధికంగా ఉన్నారని మంత్రి వెల్లడించారు. గత ఏడాది 301 అవయవమార్పుడులు జరుగాయన్నారు. 93 మంది బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచి అవయవాలు సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సల సంఖ్యను మరింత పెరగాలని సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.

# తొలి దళిత స్పీకర్ బాలయోగి వర్ధంతి సందర్భంగా నారా లోకేశ్ నివాళులు

**కృష్ణా జిల్లా :** లోక్‌సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నాయకుడు జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. సామాన్య కుటుంబంలో జన్మించి లోక్‌సభ సభాపతిగా ఎదిగి.. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.'లోక్‌సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఆయన.. దళితులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. దేశానికి, రాష్ట్రానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయం. కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషిచేద్దాం' అని తన ఎక్స్ ఖాతాలో



రాసుకొచ్చారు లోకేశ్.1951లో జన్మించిన బాలయోగి.. 1991లో తెలుగుదేశం పార్టీ తరఫున 10వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ రాజకీయంగా తన ఉనికిని కొనసాగించారు. ఆ తర్వాత ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నత విద్యా మంత్రిగా సేవలందించారు. 1998లో మరోసారి ఆయన పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దాంతో లోక్‌సభ స్పీకర్‌గా నియమితులై.. తొలి దళిత వ్యక్తిగా గుర్తింపు పొందారు. చివరకు 2002 మార్చి 3న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కైకలూరులో బెల్ 206 హెలికాప్టర్ ప్రమాదంలో బాలయోగి మృతిచెందారు.

# అమలాపురంలో ఫైర్ క్రాకర్స్ తయారీ కేంద్రాలపై పోలీసుల ఆకస్మిక దాడులు




**అంబేద్కర్ కోనసీమ, మార్చి 3:** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో ఫైర్ క్రాకర్స్ షాపులు, తయారీ కేంద్రాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. అమలాపురంలో ఫైర్ క్రాకర్స్ తయారీ కేంద్రాలను పరిశీంచిన డీఎస్పీ ప్రసాద్.. అనుమతులు లేకుండా నడుస్తున్న షాపులను సీజ్ చేశారు. ఇటీవల వేట్లపాలెంలో జరిగిన ఫైర్ క్రాకర్స్ యాక్సిడెంట్ నేపథ్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అమలాపురంలో దీపావళి మందుల తయారీ, అమ్మకాలపై కఠిన నియంత్రణలు అమలు చేస్తున్నారు.అమలాపురం డివిజన్‌లోని ఐదు షాపులకు అనుమతులు లేకపోవడంతో సీజ్ చేశారు డీఎస్పీ. కలెక్టర్ నుంచి తగిన అనుమతులు పొందిన తర్వాత మాత్రమే షాపులు తెరవాలని స్పష్టం చేశారు. లేదా అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసాద్ హెచ్చరించారు. చిత్తూరు జిల్లా : ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మరియు పర్యావరణ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం 'హనుమాన్' అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు, జనావాసాలపై ఏనుగుల దాడులను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో పనిచేసే ఈ వ్యవస్థ ద్వారా మనుషులకు, వన్యప్రాణులకు మధ్య జరుగుతున్న సంఘర్షణను తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.ఏమిటి ఈ 'హనుమాన్' ప్రాజెక్టు?ప్రధానంగా ఏనుగులు అడవి దాటి పంట పొలాల్లోకి లేదా గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అత్యాధునిక సెన్సార్లు మరియు కెమెరాలను ఏర్పాటు చేస్తారు. టెక్నాలజీ: ఏనుగుల కదలికలను ఈ సెన్సార్లు ముందుగానే పసిగట్టి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో అటవీ శాఖ అధికారులకు ఇంకా స్థానిక గ్రామస్థులకు తక్షణమే హెచ్చరికలు పంపుతాయి.బడ్జెట్: ఈ ప్రాజెక్టు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.12 కోట్లను కేటాయించింది.చిత్తూరు జిల్లాలో సక్సెస్.. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంఈ ప్రాజెక్టును తొలుత చిత్తూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా (అమలు చేశారు. అక్కడ ఏనుగుల దాడులను అరికట్టడంలో ఈ సాంకేతికత అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. పంట నష్టం తగ్గడమే కాకుండా, ప్రాణనష్టం కూడా గణనీయంగా తగ్గింది. చిత్తూరులో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఇప్పుడు రాష్ట్రంలోని ఇతర అటవీ ప్రాంతాలకు కూడా దీనిని విస్తరిస్తున్నారువన్యప్రాణుల సంరక్షణే ధ్యేయంప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "అభివృద్ధి మరియు ప్రకృతి సమతుల్యంగా ఉండాలి. పంటలను రక్షించుకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందులు మాకు తెలుసు. అదే సమయంలో వన్యప్రాణులకు హాని కలగకుండా చూడటం మన బాధ్యత. ఈ హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటు జనంపై దాడులను అరికట్టవచ్చు, ఇటు వన్యప్రాణులను కాపాడవచ్చు" అని పేర్కొన్నారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అటవీ సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ.. కీలక అంశాలపై చర్చ

**అమరావతి, మార్చి 3:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి పవన్ కళ్యాణ్ వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు చంద్రబాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భం గా పలు అంశాలపై సీఎం, డిప్యూటీ సీఎం చర్చించినట్లు తెలిసి ంది. పవన్ కళ్యాణ్ బాధ్యతలు చూస్తున్న పంచాయతీరాజ్, గ్రామీ ణ మంచినీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖలకు సంబం ధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది. అలాగే జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపైనా ఇద్దరు నేతలు చర్చించినట్లు సమాచారం. నిధుల వినియోగంతో పాటుగా .. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారుల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా కేటాయింపులు పైనా చర్చించినట్లు సమాచారం.అలాగే రాష్ట్రంలోని వివిధ పంచాయతీలలో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనుల గురిం చి డిప్యూటీ సీఎం పవన్



కళ్యాణ్.. సీఎం చంద్రబాబుకు వివరి ంచినట్లు తెలిసింది. ఈ తరహా మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మా ణాలను అన్ని పంచాయతీలలో నిర్మించేలా ఆలోచనలు చేసినట్లు సమాచా రం. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీలలో వేసవిలోనే పూడి కతీత పనులు చేపట్టాలని.. రైతులు పంట వేసేలోపు ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని నిర్ణయించారు.ఈ క్రమంలోనే ఏపీ అటవీ శాఖ హనుమాన్ పేరుతో చేపట్టిన ప్రాజె క్టు వివరించారు.ఇక రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో.. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపైనా ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలు అంశాలపై మాట్లాడుకోవాలని తీసుకున్న నిర్ణ యంలో భాగంగా.. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో పవన్ కళ్యాణ్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయినట్లు డిప్యూటీ సీఎంవో వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఏపీలో ఇటీవలి కాల ంలో రాజమండ్రి కల్తీపాల ఘటన, శ్రీకాకుళం దయేరియా, వేట్లపాలెం బాణా సంచా పేలుడు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చుట్టూ వివాదం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేప థ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ కావటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ మంత్రి రోజా తీవ్ర వ్యాఖ్యలు

**అమరావతి, మార్చి 3:** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో చిన్న పదవి వచ్చినా పూర్వజన్మ సుకృ తంగా భావిస్తారని.. అలాంటిది ఏకంగా టీటీడీ ఛైర్మన్ పదవి వస్తే.. బీఆర్ నాయుడు ఆ పద వికి తగినట్లుగా హుందాగా నడుచుకున్నారా అని రోజా ప్రశ్నించారు. టీటీడీ ఛైర్మన్‌గా హుం దాతనంతో ఎప్పుడైనా వ్యవ హరించారా అని ప్రశ్నించారు. టీటీడీ ఛైర్మన్ హోదాలో హుం దాగా మాట్లాడాలని, రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఇంగితం లేకుండా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత కొండ మీద ఎన్నో అపశ్రు తులు చోటుచేసుకున్నాయని రోజా ఆరోపించారు. గోవుల మృతి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహ రించారని విమర్శిం చారు."హిందువులు అందరూ భగవద్గీతలో ప్రతిరోజూ ఒక పేజీ అయినా చదవాలని పెద్దలు చెప్తారు. భగవద్గీత సారాంశాన్ని అర్థం చేసుకుని జీవితంలో ఆ విధంగా నడుచుకోవాలని చెప్తారు. కానీ బీఆర్ నాయుడు మాత్రం.. భగవద్గీతలో



ఏముంది, చెత్త తప్పు అని అంట ారు..హిందువులు తిరగబడాలి. బీజేపీ, హిందూ సంఘాలు, ధార్మిక సంస్థలు బీఆర్ నాయుడు వ్యాఖ్యలపై స్పందించి, బుద్ధి చెప్పాలి. హిందూధర్మం మీద నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగే అర్హత లేదు. వెంటనే ఆయనతో రాజీనామా చేయించాలి " అని రోజా డిమాండ్ చేశారు.'డీఫ్ ఫేక్ వీడియోలతో నాపై దుష్ప్రచారం': టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుతిరుపతిలో వైసీపీ ఆందోళనమరోవైపు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిరుపతిలో ఆందోళనకు దిగాయి.

## బురదలో మోకాళ్లపై కూర్చొని.. రోడ్డు కోసం విద్యార్థుల వేడుకోలు



**కడప జిల్లా :** ఆ గ్రామానికి రోడ్డు లేదు.. దీంతో ఊరిలో నుంచి రాకపోకలు కొనసాగించేందుకు నానా తంటాలు పడాల్సి వస్తుంది. రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.. తమ సమస్యను పట్టించుకోవాలని గ్రామానికి రోడ్డు వేయాలంటూ అధికారులకు చాలా సార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. చేసేదేమి లేక విద్యార్థులు బురద రోడ్డులో మోకాళ్లపై మోకరిల్లి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ ఘటన కడప జిల్లా లంలో చోటుచేసుకుంది. మండలపరిధిలోని ఎన్. ఓబాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తిప్పిరెడ్డిపల్లె గ్రామానికి రోడ్డు వేయాలంటూ చాలా కాలంగా ప్రజలు, విద్యార్థులు అధికారులను

# ఏనుగుల దాడులకు చెక్.. 'హనుమాన్' ప్రాజెక్టును ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!

**చిత్తూరు జిల్లా :** ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మరియు పర్యావరణ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం 'హనుమాన్' (నాచీఖహీూచీ) అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు, జనావాసాలపై ఏనుగుల దాడులను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందిం చారు. ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సాంకేతికతతో పనిచేసే ఈ వ్యవస్థ ద్వారా మనుషులకు, వన్యప్రాణులకు మధ్య జరుగుతున్న సంఘర్షణను తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.ఏమిటి ఈ 'హనుమాన్' ప్రాజెక్టు?ప్రధానంగా ఏనుగ ులు అడవి దాటి పంట పొలాల్లోకి లేదా గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అత్యాధునిక సెన్సార్లు మరియు కెమెరాలను ఏర్పాటు చేస్తారు.టెక్నాలజీ: ఏనుగుల కదలికలను ఈ సెన్సార్లు ముందుగానే పసిగట్టి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో అటవీ శాఖ అధికారులకు



ఇంకా స్థానిక గ్రామస్థులకు తక్షణమే హెచ్చరికలు పంపుతాయి.బడ్జెట్: ఈ ప్రాజెక్టు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.12 కోట్లను కేటాయించింది

చిత్తూరు జిల్లాలో సక్సెస్.. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంఈ ప్రాజెక్టును తొలుత చిత్తూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. అక్కడ ఏనుగుల దాడులను అరికట్టడంలో ఈ సాంకేతికత అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. పంట నష్టం తగ్గడమే కాకుండా, ప్రాణనష్టం కూడా గణనీయంగా తగ్గింది. చిత్తూరులో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఇప్పుడు రాష్ట్రంలోని ఇతర అటవీ ప్రాంతాలకు కూడా దీనిని విస్తరిస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయంప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "అభివృద్ధి మరియు ప్రకృతి సమతుల్యంగా ఉండాలి. పంటలను రక్షించుకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందులు మాకు తెలుసు. అదే సమయంలో వన్యప్రాణులకు హాని కలగకుండా చూడటం మన బాధ్యత. ఈ హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటు జనంపై దాడులను అరికట్టవచ్చు, ఇటు వన్యప్రాణులను కాపాడవచ్చు" అని పేర్కొన్నారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అటవీ సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రుషికొండ బీచ్ రోడ్డులో పెను ప్రమాదం.. మంటల్లో దగ్ధమైన ప్రైవేటు బస్సు



**విశాఖపట్నం :** రుషికొండ బీచ్ రోడ్డులో మంగళవారం ఉదయం ఒక భయంకరమైన ప్రమాదం చోటుచేసుకుంది. ఒక ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి, చూస్తుండగానే బస్సు మొత్తం అగ్నికి ఆహుతైపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని గవర్నర్ బంగ్లా ప్రాంతం నుంచి భీమిలిలోని ఒక ప్రైవేటు స్కూలుకు వెళ్లేందుకు ఈ బస్సు ఉదయం 6 గంటల సమయంలో బయలుదేరింది. బస్సు రుషికొండ సమీపానికి చేరుకోగానే, ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా డైవర్ రాజేష్ గమనిం చారు. ప్రమాదాన్ని పసిగట్టిన ఆయన వెంటనే చాకచక్యంగా వ్యవహరించి, బస్సును దిగిపో యారు.డ్రైవర్ కిందకు దిగిన కొద్దిసేపటికే మంటలు బస్సు అంతటా వేగంగా వ్యాపించాయి. మం టల ధాటికి బస్సు పూర్తిగా కాలిపోయి కేవలం ఇనుప అస్థిపంజరంలా మిగిలింది. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.

# వెంకటగిరి వైసీపీలో అంతర్గత పోరు.. కౌన్సిలర్ల తిరుగుబాటు

**నెల్లూరు, మార్చి 03:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలో అధికార వైసీపీలో అంతర్గత పోరు నెలకొంది. ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియపై వైసీపీ కౌన్సిలర్లు తిరుగుబాటు చేశారు. కౌన్సిలర్లకు ఇంకా 15 రోజులు గడువు ఉండగా.. మున్సిపల్ చైర్ పర్సన్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతేడాది అంటే.. 2025లోనే చైర్ పర్సన్ నక్కా భానుప్రియపై కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రవేశ పట్టారు.ఈ నేపథ్యంలో సదరు నియోజకవర్గం వైసీపీ పార్టీ ఇంచార్జ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి రంగంలోకి దిగారు. పార్టీ పరువు కాపాడేందుకు కౌన్సిలర్లకు లబ్ధి చేకూర్చడం ద్వారా ఆ అవిశ్వాసం వీగిపోయేలా చేశారు. అనంతరం వైసీపీతోపాటు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి చైర్ పర్సన్ నక్కా భానుప్రియ




ముఖం చాటేశారు. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో చైర్ పర్సన్ నక్కా భానుప్రియపై సొంత పార్టీ కౌన్సిలర్ల చేత నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తిరుగుబాటు చేయిస్తున్నారంటూ ఒక జోరు చర్చ అయితే వెంకటగిరి నియోజకవర్గంలో సాగుతోంది.మరో వైపు అవిశ్వాస ప్రక్రియ వేళ తమ మాట వినకుండా పార్టీ ఇంచార్జ్ నేదురుమల్లి మాటే విన్నారని కౌన్సిలర్‌పై చైర్ పర్సన్ నక్కా భానుప్రియ బావ నక్కా వెంకటేశ్వర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అలాగే ప్రతీ నెల సమావేశాలు పెట్టకుండా కౌన్సిలర్లు, చైర్మన్ కలవకుండా ఉండేలా చేయడం కోసం నక్కా వెంకటేశ్వర్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయానికి చైర్మన్ వెళ్లకుండా నక్కా వెంకటేశ్వర్లు హుకుం జారీ చేశారు.ఇక మున్సిపల్ అధికారుల చేత ఆఫీస్ ఫైల్స్ ఇంటికి తెప్పించుకొని మరి.. నక్కా వెంకటేశ్వర్లు చైర్మన్‌గా పెత్తనం సాగిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. చైర్మన్ పదవిలో నక్కా భానుప్రియను రబ్బర్ స్టాంప్‌గా మార్చి.. ఆమె బావ నక్కా వెంకటేశ్వర్లు పెత్తనం చేస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి.

# బిహార్ రాజకీయాల్లోకి మరో వారసుడు- జేడీయూలోకి సీఎం కొడుకు

**బిహార్ :** బిహార్ రాజకీయాల్లోకి మరో వారసుడు రానున్నారు. ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రం చేయనున్నారు. హోలీ సందర్భంగా పార్టీలో చేరేందుకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. నిశాంత్ కుమార్‌కు పార్టీలో కీలక బాధ్యతలను ఇవ్వనున్నట్లు బిహార్ మంత్రి శ్రవణ్ కుమార్ వెల్లడించారు. బిహార్ ప్రజలు, జేడీయూ కార్యకర్తల నుంచి వస్తున్న డిమాండ్? మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు."హోలీ పండగ సందర్భంగా బిహార్? యువత, జేడీయూ కార్యకర్తల కోరిక మేరకు నిశాంత్ కుమార్? పార్టీలో చేరనున్నారు. ఆయనకు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. కానీ ఒకటి మాత్రం చెప్పగలను. ఆయనకు పార్టీ చాలా కీలకమైన బాధ్యతలను అప్పగించనుంది. ఇది మాకు ఎంతో ఆనందంగా ఉంది."-శ్రవణ్ కుమార్, బిహార్ మంత్రిమరోవైపు నిశాంత్ కుమార్ పార్టీలో చేరడంపై బిహార్ మంత్రి అశోక్ చౌదరీ స్పందించారు. విద్యా వంతుడు ఇంజినీర్ అయిన నిశాంత్ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించాలని ఆయన చెప్పారు. నీతీశ్ కుమార్ సింప్లిసిటీ, వ్యవహార శైలి నిశాంత్‌లోనూ ఉన్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తల ఒత్తడి వల్లే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు."నిశాంత్ కుమార్ క్రియాశీల రాజకీయాల్లో ఉండాలి. ఆయన ఇంజినీర్? మాత్రమే కాకుండా నీతీశ్? పోలికలు చాలా ఉన్నాయి. ఇదంతా పార్టీ కార్యకర్తల మద్దతు, ఒత్తిడి వల్లే జరుగు




తుంది. ఇందులో నీతీశ్ కుమార్ నిర్ణయం ఏం లేదు. నిశాంత్ పార్టీలో చేరాలని చాలా రోజుల నుంచి పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. హోలీ పండగకు ఇదొక అద్భుతమైన బహుమతి."--అశోక్‌చౌదరి, బిహార్ మంత్రిబిహార్ రాజకీయాల్లో నిశాంత్ కుమార్ తప్పనిసరిగా ప్రవేశించాలని జేడీయూ నేత నీరజ్ కుమార్ అన్నారు. రాజ్యసభకు నిశాంత్‌కుమార్ అర్హత గల వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. "నిశాంత్ లాంటి వ్యక్తి పార్టీలో చేరాలని కార్యకర్తలు, మద్దతుదారు కోరుకున్నారు. అయితే ఎవరు రాజ్యసభకు వెళ్లాలని విషయాన్ని పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. ఎవరైనా ఆయన అర్హతను ప్రశ్నిస్తే నిశాంత్?పై ఏదైనా అవినీతి మరకలు ఉన్నాయా ఎలాంటి మచ్చ లేని వ్యక్తులు రాజకీయాల్లోకి ప్రజా జీవితంలోకి రావాల్సిన అవసరం ఉంది. ఒకవేళ మీరు నిశాంత్?ను తేజస్వీ యాదవ్‌తో పోలిస్తే, ఆయనపై నాలుగు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. నిశాంత్ కుమార్ చదువులోనూ చాలా ముందున్నారు. కాబట్టి వీరిద్దరి మధ్య ఎలాంటి పోలిక లేదు. ఇప్పుడు బిహార్ యువత నిశాంత్ రాజకీయ ప్రవేశం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది." అని నీరజ్ కుమార్ అన్నారు.నిశాంత్ కుమార్ రాజకీయ ఎంట్రీపై చాలా రోజుల నుంచే ప్రచారం జరుగుతోంది. 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించినప్పుడు ఈ ప్రచారం ఊపందుకుంది. గతేడాది డిసెంబంలో దీనిపై స్పందించిన జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా, రాజకీయ ప్రవేశంపై నిశాంత్? నిర్ణయం తీసుకుంటారన్నారు. నిశాంత్ పార్టీ కోసం పని చేయాలని కార్యకర్తలు, మద్దతుదారులు కోరుకుంటున్నారని తెలిపారు. " పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ప్రతీ ఒక్కరూ నిశాంత్? రావాలని కోరుకుంటున్నారు. మా అందరికీ నిశాంత్ పార్టీ చేరాలని ఉంది. ఇక ఆయన దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ఎప్పుడు పార్టీలో చేరాలని ఆయనే నిర్ణయించుకోవాలి." అని అన్నారు.మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా స్పందించారు. "ఇది నీతీశ్ కుమార్ ఏర్పాటు చేసిన పార్టీ. ఈ ఎన్నికల తర్వాత ఈ అంశంపై ఆయన నిర్ణయం తీసుకుంటారు. నీతీశ్? కుమార్ నిర్ణయం తీసుకుంటే పార్టీ మొత్తం దానిని అంగీకరిస్తుంది." అని అన్నారు.

# ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ రేసులో ఖమేనీ కుమారుడు మొజ్తాబా

**టెహ్రాన్, మార్చి 3:** ఓ వైపు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం చేస్తూనే.. మరో వైపు కొత్త సుప్రీం లీడర్‌ను ఎంపిక చేయటంలో ఇరాన్ బిజీ అయిపోయింది. ఆయతుల్లా అలీ ఖమేనీ కుమారుడు మొజ్తాబా కొత్త సుప్రీం లీడర్ రేసులో ఉన్నారు. రివల్యూషనరీ గార్డ్స్ మొదట మొజ్తాబా వైపు మొగ్గు చూపింది. అయితే, వారసత్వం విమర్శలు వచ్చే అవకాశ



ముందని భావించిన ఆర్జీసీ ఈ విషయంలో కాస్త వెనక్కు తగ్గింది. సుప్రీం లీడర్ రేసులో మొజ్తాబాతో పాటు ఇబ్రహీం రైసి, సాధిక్ లర్జానీ కూడా ఉన్నారు. కొత్త సుప్రీం లీడర్ ఎంపికను త్వరగా పూర్తి చేయాలని ఇరాన్ భావిస్తోంది. విప్లవ నేతనే ఎంపిక చేస్తామని అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ సభ్యుడు స్పష్టం చేశారు.తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అరాఫీఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 ప్రాంతాల్లో శనివారం భీకర బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు కూతురు, అల్లుడు, మనవడు చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ ఖమేనీ భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న తుదిశ్వాస విడిచారు. ఖమేనీ స్థానంలో తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా అలీరెజా అరాఫీ నియమితులయ్యారు. ఇప్పుడు కొత్త సుప్రీం లీడర్ ఎంపిక జరుగుతోంది.గల్ఫ్ దేశాలపై్న ఇరాన్ దాడులుగల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. సౌదీలోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. రియాద్‌లో రెండు డ్రోన్లతో దాడి చేసింది. ఇరాన్ దాడుల నేపథ్యంలో భద్రతా బలగాలు హైఅలర్ట్ ప్రకటించాయి. ఎంబసీపై దాడి తర్వాత సౌదీలో అమెరికా సేవలు నిలిచిపోయాయి. అన్ని కాన్సులేట్ సేవలు తాత్కాలికంగా రద్దయ్యాయి.

# ఖమేనీ మృతిపై మౌనమేలా - మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సోనియా గాంధీ

**న్యూఢిల్లీ::** ఇరాన్ సుప్రీం అయతొల్లా అలీ ఖమేనీ హత్య వేళ కేంద్రంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ. ఖమేనీ లక్ష్యంగా చేసిన హత్యపై నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తుందని విమర్శించారు. ఇది తటస్థ వైఖరి కాదని చెప్పిన ఆమె ఇదొక పరాజయమని అన్నారు. భారత విదేశ విధానం దిశ, విశ్వసనీయతపై సందేహాలను లేవనెత్తుతుందని అన్నారు. ఓ పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె ఈ మేరకు స్పంది ంచారు. రెండో విడత బడ్జెట్ సమావేశాలు తప్పనిసరిగా చర్చించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలపై ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం నుంచి కనీస అభ్యంతరం లేకపోతే అంత ర్జాతీయ నిబంధనల ఉల్లంఘణ సులభం అవుతుందని ఆమె 1న ఇరాన్ సుప్రీం అయతొల్లా అలీ ఖమేనీని అంతకుముందు రోజు జరిపిన దాడుల్లో హత్య చేసినట్లు అమెరికా- ఇజ్రాయెల్ ధృవీకరించాయి. చర్చలు కొనసాగుతున్న క్రమంలోనే ఒక దేశా ధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుంది. అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన భారీ దాడిని విస్మరించి ప్రధాని మోదీ కేవలం ఖూజుపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారు. అనంతరం తన తీవ్ర ఆందోళన గురించి మాట్లాడుతూ చర్చలు- దౌత్యంతోనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఒక విదేశీ నాయకుడిని లక్ష్యంగా చేసుకుని హత్య చేసినా మన దేశం నుంచి ఇతర అంతర్జాతీయ చట్టం స్పష్టమైన రక్షణ లభించనప్పుడు మన



విదేశాంగ విధానం దిశ, విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తుతుంది."--సోనియా గాంధీ, కాంగ్రెస అగ్రనేత"హత్యకు కేవలం 48 గంటల ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారు. అక్కడ ఆయన ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సం దేహంగా మద్దతు ప్రకటించారు. ఇప్పటికీ గాజా వివాదంలో మహిళలు, పిల్లలు సహా పౌరుల మరణాలపై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51లో వివాదాలను శాంతియుత మార్గంలో పరిష్కారానికి భారత దేశ విదేశాంగ విధానం ఆధారపడి ఉండాలని చెబుతోంది. దీని ప్రకారం ఇరాన్ ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న షియా వర్గాలకు మేము సంతాపం తెలిపాము. 'సార్వభౌమ సమానత్వం, జోక్యం చేసుకోకపోవడం, శాంతిని ప్రోత్సహించడం' అనే ఈ సూత్రాలు చారిత్రాత్మకంగా భారతదేశ దౌత్య గుర్తింపులో అంతర్భాగంగా ఉన్నాయి. కాబట్టి ప్రస్తుత నిర్లక్ష్యం కేవలం వ్యూహాత్మకంగానే కాకుండా, మన ప్రకటిత సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. ఐక్యరాజ్యస మితి చార్టర్‌లోని ఆర్టికల్ 2 (4) ప్రకారం ఏదైనా దేశ ప్రాదేశిక సమగ్రత లేదా రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బలప్రయోగం లేదా బెదిరింపును నిషేధిస్తుంది. ప్రస్తుతం పనిచేస్తున్న దేశాధినేతను లక్ష్యంగా చేసుకుని చంపడం ఈ సూత్రాల ముఖ్య ఉద్దేశాన్ని వ్యతిరేకిస్తుంది." అని సోనియా గాంధీ అన్నారు.2001 ఏప్రిల్‌లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి టెహ్రాన్ పర్యటన నుంచి ఇరాన్‌తో భారత్?కు ఉన్న నాగరిక, సమకాలీన సంబంధాలను ప్రస్తుత ప్రభుత్వం గుర్తుంచుకోవడం మంచిదని సోనియా గాంధీ సూచించారు. అటు ఇజ్రాయెల్‌తో భారత్? సంబంధాలు ఇటీవలి కాలంలో రక్షణ, వ్యవసాయం, సాంకేతిక పరిజ్ఞానం అంతటా విస్తరించాయని పేర్కొన్నారు. భారత్?కు టెహ్రాన్?తో పాటు టెల్ అవీవ్?కు దౌత్యపరమైన స్వేచ్ఛ ఉందని, అది విశ్వసనీయతపై ఆధారపడిం ఉంటుందని అన్నారు. "ఇది కేవలం నైతిక ప్రతిపాదన మాత్రమే కాదు. ఒక వ్యూహాత్మక అవసరం. దాదాపు 10 మిలియన్ల మంది భారతీయులు గల్ఫ్ అంతటా ఉన్నారు. గత సంక్షోభాల్లో గల్ఫ్ యుద్ధం నుంచి యెమెన్, ఇరాక్, సిరియా వరకు భారత్? తన పౌరులను రక్షించే సామర్థ్యం స్వతంత్రత ఉందని అది దాని విశ్వసనీయతపై ఆధారపడి ఉంది." అని సోనియా గాంధీ అన్నారు.

# ఇరాన్‌లోని నటాంజ్ అణుశుద్ధి కేంద్రంపై దాడిని ధ్రువీకరించిన ఐఏఈఏ



**టెహ్రాన్:** ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్ట్రక్చరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది.ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు.కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలుపెట్టినప్పటికీ ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

# రాజ్యసభకు 9 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీజేపీ బిహార్ నుంచి నుంచి నితిన్ నబీన్

**న్యూఢిల్లీ:** ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ (దీజీపీ) 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారంనాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు.అభ్యర్థులు వీరే బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్ అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్ ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ హర్యానా నుంచి సంజయ్ భాటియా ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్ పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హారాజ్యసభ అభ్యర్థుల గురించి..సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల



అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులి యాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకు ముందు బిహార్‌లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభా గం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మీ వర్మ ఛత్తీస్‌గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

# ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిస్సైళ్లతో విరుచుకుపడుతోంది. తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది.రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు.

# ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండించిన చైనా

**అమెరికా :** ఇరాన్‌పై అమెరికా దాడులను చైనా ఖండించింది. తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని సూచించింది. లేని పక్షంలో ఈ ఘర్షణలు ఇతర దేశాలకు విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో చైనా విదేశాంగ శాఖ ఈ ప్రకటనను విడుదల చేసింది. అన్ని సైనిక చర్యలకూ ముగింపు చెప్పడం తక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి సూచించారు.అమెరికా నేతృత్వంలో జరుగుతున్న దాడులు అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని కూడా చైనా కామెంట్ చేసింది. ఈ దాడులకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అనుమతి లేదని పేర్కొంది. ఉద్రిక్తతలు అంతకంతకూ



పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా మండలి అత్యవసర ప్రాతిపదికన సమావేశం కావాలని చైనా సూచించింది. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని స్పష్టం చేసింది. రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ ఈ విషయమైన ఫోన్‌లో మాట్లాడారు. శాంతి నెలకొల్పే దిశగా ప్రయత్నాలు జరగాలని చెప్పారు.త్వరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు నిరంతరం టచ్‌లో ఉన్నాయని కూడా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.ఇక ఇరాన్‌లో చిక్కుకున్న చైనీయులను స్వదేశానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కూడా చైనా ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే 3 వేల మంది చైనీయులను స్వదేశానికి తీసుకొచ్చామని పేర్కొంది.

# పహల్గామ్ ఉగ్రదాడి.. దర్యాప్తులో కీలక విషయం వెలుగులోకి

**జమ్ముకశ్మీర్ :** పహల్గామ్ ( లో గత ఏడాది జరిగిన ఉగ్రదాడి ( సంబంధించి తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడి సమయంలో ఉగ్రవాదులు 'గో ప్రో హీరో 12 కెమెరా )' లను ఉపయోగించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (చీఐూ) గుర్తించింది. చైనాకు చెందిన ఏఈ గ్రూప్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వద్ద ఈ 'గో ప్రో' కెమెరాలు ఉన్నట్లు తెలుసుకుంది.దాంతో ఉగ్రదాడికి వాడిన 'గో ప్రో' కెమెరాలు ఎక్కడి నుంచి వచ్చాయనే వివరాలను తెలుసుకునేందుకు చైనా సాయం కోరాలని ఎన్ఐఏ భావిస్తోంది. అందుకు జమ్మూకశ్మీర్‌లోని ప్రత్యేక న్యాయస్థానం నుంచి తాజాగా అనుమతులు లభించాయి. ఘటనా స్థలం నుంచి 'గో ప్రో హీరో 12 మోడల్ బ్లాక్ కెమెరాల' ను ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఈ కెమెరాల్లోని సమాచారం బయటికి తీయగలిగితే.. దాడికి ఉగ్రవాదుల కదలికలు, ప్రణాళికల గురించి తెలుసుకోవడంలో ఇవి కీలకంగా మారనున్నాయి.

# మార్చి నెలాఖరు వరకు పాకిస్తాన్ గగనతలం పాక్షిక మూసివేత

ఇస్లామాబాద్: మధ్యప్రాచ్యంలో ఘర్షణల తీవ్రత దృష్ట్యా వాణిజ్య విమానాలకు అనుమతి లేకుండా తమ గగనతలాన్ని పాక్షికంగా మూసివేస్తున్నట్టు పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (఑ూూూ) ప్రకటించింది. మార్చి 3వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఆంక్షలు మార్చి 31వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిపింది.అమెరికా-ఇజ్రాయెల్ గత శనివారంనాడు ఇరాక్‌పై దాడులు మొదలుపెట్టడం, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై టెహ్రాన్ ప్రతిదాడులు దిగడంతో వివిధ దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నాయి. ప్రధాన ఎయిర్‌లైన్స్‌లు కీలక మార్గాల్లో




ప్రయాణాలను రద్దు చేయడం లేదా దారి మళ్లించడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. పాకిస్థాన్ నుంచి దుబాయ్, దోహా, అబూదబి, మస్కట్ ఇతర ప్రాంతాలకు సుమారు 184 అంతర్జాతీయ విమానాలు సోమవారంనాడు రద్దయ్యాయి. దీంతో కరాచీ-లాహోర్ విమాన మార్గాల్లో కమర్షియల్ విమానాలను పాక్షికంగా మూసివేస్తున్నట్టు పీఏఏ ప్రకటించింది. అయితే కచ్చితమైన కారణాన్ని వెల్లడించలేదు.ఒక్క సోమవారంనాడే పాకిస్థాన్‌కు 100కు పైగా విమానాలు రద్దయినట్టు ఒక అధికారి తెలిపారు. 300కు పైగా విమానాలు రద్దయినట్టు చెప్పారు.

# బంగాళాదుంపలను వంటల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారా - ఇలా వాడితే సూపర్ బెనిఫిట్స్



చాలా మందికి బంగాళాదుంపతో చేసే కూరలన్నా, వంటలన్నా చాలా ఇష్టంగా తింటారు. ఇది వంటలకే కాకుండా చర్మ సౌందర్యానికి కూడా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో చర్మ సమస్యల్ని తగ్గించే సుగుణాలూ బోలెడున్నాయి. అయితే, ఇలా అందాన్ని, ఆరోగ్యాన్ని అందించే బంగాళాదుంప, పాత్రలపై పేరుకున్న తుప్పును కూడా వదిలిస్తుందట. అంతేకాదు, సహజసిద్ధమైన క్లీనింగ్ ఏజెంట్?గా పనిచేయడంతో పాటు ఇంటి అవసరాలకూ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అదేలాగో ఇప్పుడు తెలుసుకుందాం!ఆ పాత్రల్ని మెరిపిస్తుంది : వాతావరణంలోని తేమ కారణంగా స్టీలు, ఐరన్ పాత్రలు తుప్పు పట్టడం సహజమే! అయితే, దీన్ని వదిలించడానికి స్టీల్ స్క్రబ్బర్ వంటివి వాడితే పాత్ర త్వరగా పాడైపోవడంతో పాటు మెరుపూ కూడా తగ్గిపోతుంది. అందుకే, దానికి బదులు బంగాళాదుంపను ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో బంగాళదుంపను మందపాటి స్లైసుల్లా కట్ చేసుకొని, ఒక స్లైస్‌ను గిన్నెలు తోమే సోప్ లిక్విడ్‌లో ముంచి లేదంటే బేకింగ్ సోడాలో అద్దుకోవాలని అంటున్నారు. తర్వాత తుప్పు ఉన్న చోట నెమ్మదిగా రుద్దాలని పేర్కొంటున్నారు. ఫలితంగా, తుప్పు వదిలిపోయే అవకాశం ఉంటుందట. ఆ తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేసి పొడిగా తుడిచి ఆరబెడితే సరిపోతుందని సూచిస్తున్నారు. అంతేకాదు, వంటింట్లో తుప్పు పట్టిన చాకులు, కత్తులపై బంగాళాదుంప ముక్కతో రుద్ది ఓ ఐదు నిమిషాలు పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణ నీటితో కడిగి పొడిగా తుడిచేస్తే సరిపోతుందట.మొటిమలు, మచ్చలకు 'చింతపండు ప్యాక్' - ఇలా చేయాలంటున్న నిపుణులు!వెండి నల్లబడిందా?: కాలమేదైనా వెండి నగలు, వస్తువులు నల్లగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు బంగాళా దుంపలు మరిగించిన నీళ్లతో వెండి వస్తువుల్ని క్లీన్ చేయడం మంచిదంటున్నారు నిపుణులు. అది కూడా నీళ్లు బాగా వేడిగా, మరీ చల్లగా ఉండకుండా చూసుకోవాలని చెబుతున్నారు. ఈ నీటిలో ఆయా వస్తువుల్ని వేసి గంట పాటు వదిలేసి ఆ తర్వాత బ్రష్‌తో క్లీన్ చేయాలని సూచిస్తున్నారు. ఈ నీళ్లలో ఉండే స్టార్చ్ నల్లగా మారిన వెండి ఆభరణాలు లేదా వస్తువుల్ని తిరిగి మెరిపించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.మాడిపోతే ఇలా చేయండి!: వంట చేసే క్రమంలో ఒక్కోసారి గిన్నెలు మాడి పోతుంటాయి. అయితే, దీన్ని వదిలించాలన్నా అందుకు బంగాళాదుంప చక్కగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం మందపాటస్క్రబ్బర్ వంటివి వాడితే పాత్ర త్వరగా పాడైపోవడంతో పాటు మెరుపూ స్లైస్‌లా కట్ చేసిన ఆలూ ముక్కను నిమ్మరసంలో ముంచి మాడిన ప్రదేశంలో రుద్దాలని పేర్కొంటున్నారు. ఆ తర్వాత దాన్ని 30 నిమిషాల పాటు అలాగే వదిలేయాలని చెబుతున్నారు. ఆ తర్వాత సబ్బు నీటితో నెమ్మదిగా రుద్ది కడిగితే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.మిర్రర్స్?: ఇంట్లో ఉండే గ్లాస్ కిటికీలు, డ్రస్సింగ్ మిర్రర్లు మసకబారినట్లు కనిపిస్తుంటాయి. అలాంటప్పుడు, వాటిని శుభ్రం చేయటానికి బంగాళదుంప ముక్కను తీసుకుని రుద్దితే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని స్టార్చ్ అద్దాలు మసకబారకుండా చేయటంలో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు.చెక్క ఫర్నిచర్ ?: చెక్క వస్తువులు, లెదర్ బ్యాగులు, ఇతర వస్తువుల్ని శుభ్రం చేసుకునేందుకు బంగాళదుంప బాగా పనిచేస్తుంది. ఈ దుంప ముక్కలకు వెనిగర్, టీ స్పూన్ ఉప్పు, చేర్చి స్పాంజితో చెక్క ఫర్నీచర్ పై రుద్దితే అవి తిరిగి కాంతివంతంగా మారతాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, దుస్తులు, కార్పెట్?లపై పడిన టమాట కెచప్? వంటి మరకలను ఆలూతో వదిలించవచ్చని తెలియజేస్తున్నారు. ఆలూ ఉడికించిన నీటిలో స్పాంజ్?ను ముంచి మరక పడిన చోట రుద్దితే మరక వదిలిపోతుందట.

# హోలీ ఆడుతున్నారా - ఈ టిప్స్ పాటిస్తే జుట్టు, కళ్లు, స్కిన్ సేఫ్!



ప్రస్తుత వాతావరణం వసంతాన్ని పులుముకునే అద్భుత సమయంలో ఈ రంగుల పండగ హోలీ జరుపుకుంటారు. జాతి, మత భేదాలన్నీ మరచి చిన్నా, పెద్దా ఒకటై చిందేసే పండుగ ఇది. అయితే ఈ హోలీ రంగులతో తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే ఆ రంగులే ఆపదగా మారొచ్చు. ఆనందాన్ని ఆవిరి చేయొచ్చు. వాటితో అప్రమత్తంగా ఉండాల్సిందే!హోలీ పర్వదినం రోజున అప్పట్లో ప్రకృతి ఒడిలో విరిసిన మోదుగు పూలు, కుంకుమ, పసుపు, చందనంతో వేడుక సాగేది. కానీ ఇప్పుడు అన్నింటిలో రసాయనాలు మిక్స్ చేసి మార్కెట్లోకి ఆకర్షణీయమైన రంగలను పరిచయం చేస్తున్నారు. ఆ రంగుల వెనక పొంచి ఉన్న ప్రమాదాలను విస్మరిస్తున్నారు. దీని వల్ల చర్మ వ్యాధులు, కంటి సమస్యలతో సంబురం కాస్తా సంకటంగా మారుతోంది. మరి ఈ పండగ విషాదం కావద్దంటే పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారురంగులు చర్మం లోపలి పొరల్లోకి వెళ్లకుండా ఉండాలంటే శరీరమంతా కొబ్బరినూనె రాసుకోవడం మంచిది. ఇలా రాసుకోవడం వల్ల చర్మానికి, రసాయక రంగులకు మధ్య ఒక ప్రొటెక్టివ్ లేయర్‌గా పని చేస్తుంది. దీని వల్ల వేడక పూర్తయ్యాక రంగులను సులభంగా శుభ్రం చేసుకోవచ్చు.హోలీ రోజు జుట్టుకీ నూనె రాసుకోవాలి. ఆ జుట్టును అలా గాలికి వదిలేయకుండా గట్టిగా ముడి వేసుకోవడం వల్ల రంగుల్లోని రసాయనాలు జుట్టును నిర్జీవంగా, గరుకుగా మారుస్తాయి. రంగులు పూసుకునేటప్పుడు స్టైల్ కన్నా మనం రక్షణకే ప్రాధాన్యం ఇవ్వాలి.వీలైనంత వరకు శరీరం మొత్తం కప్పి ఉంచే వస్త్రాలు ధరించాలి. ఈ సమయంలో సింథటిక్ కంటే కాటన్ దుస్తులు చర్మానికి హాయినివ్వడంతో పాటు రంగుల వల్ల వచ్చే దురదను నివారిస్తాయి.గాయాలున్న వారు తప్పనిసరిగా వాటిపై బ్యాండేజీలు వేసుకోవాలి. లేకపోతే వాటిపై రంగులు పడి మరింతగా పెరిగే ప్రమాదం ఉంది.ఇలా చేయండి :కళ్లకు సన్‌గ్లాసెస్ ధరించడం వల్ల రంగులు నేరుగా కంటిలో పడకుండా ఉంటాయి.

ముక్కు వద్ద, చెవుల వెనుక, పెదవులపై వ్యాసెలిన్ రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆయా చోట్ల రంగు పేరుకుపోకుండా ఉంటుంది.

రంగులు వదిలించుకోవడానికి చాలా మంది డిటర్జెంట్? సబ్బులు, స్క్రబ్బర్లు ఉపయోగిస్తుంటారు. ఇది చర్మానికి మరింత హాని కలిగిస్తుంది. దీనికి బదులుగా సున్నిపిండి, నిమ్మరసం కలిపిన మిశ్రమం వాడితే ఉత్తమం.మూగజీవాలపై వీధి కుక్కలు, పిల్లులపై రంగులు చల్లకూడదు. ఎందుకంటే వాటి చర్మం రసాయనాలను తట్టుకోలేదు. అవి తమ శరీరాన్ని నాలుకతో శుభ్రం చేసుకుంటాయి. అలా చేసే సమయంలో రంగులు కడుపులోకి వెళ్లి ప్రాణం పోవచ్చు.

హోలీ పండుగ సందర్భంగా యువత, కుర్రకారు జలపాతాలు, జలాశయాల వద్దకు వెళతారు. ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకుండా నీళ్లలోకి దిగితే ప్రమాదాలు పొంచి ఉంటాయి. తగిన జాగ్రతలు తీసుకోవడం మంచిదిపర్యావరణహిత రంగులు :పసుపు, కుంకుమ, బీట్‌రూట్, గంధం వంటి సహజ వనరులతో ఇంట్లోనే రంగులు తయారు చేసుకోవచ్చు.ఎండిన పూలను పొడి చేసి గోరింటాకు పొడిని ఉపయోగించినా మంచి సహజమైన రంగులు వస్తాయి.


ప్రకృతిలో లభించే మోదుగు పూల ద్వారా మంచి రంగులను తయారు చేయవచ్చు.ఇలా సహజసిద్ధ రంగులు, పూలు వినియోగించడం వల్ల మనకూ, పర్యావరణానికి హాని కలగదు."ప్రతి ఏడాది పండగ ముగిసిన తర్వాత చర్మ సంబంధిత సమస్యలతో చాలా మంది ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో విరివిగా లభిస్తున్న రంగులన్నీ ప్రేమ, ఆప్యాయతలకు హరివిల్లు : హోలీ పండుగ ప్రేమ, ఆప్యాయత, సంతోషాలకు హరివిల్లుగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండగ అని, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే సుదినమన్నారు. ప్రజలంతా సహజసిద్ధమైన రంగులు, సంప్రదాయ పద్ధతులతో హోలీ జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు.హానికర రసాయనాలతో తయారు చేస్తున్నారు. ఇందులో క్రోమియం, సిలికా, మైకా వంటి వాటితో పాటు దుస్తుల రంగుల కోసం వినియోగించే రసాయనాలను ఉపయోగిస్తారు. ఇలా చేయడం వల్ల దురద రావడంతో పాటు చర్మం ఎర్రగా మారుతుంది. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే నీటితో కడిగేయాలి. అయినా కూడా సమస్య అలాగే ఉంటే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలి. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి." - డా. స్వప్నప్రియ, కన్సల్టెంట్? డెర్మటాలజిస్ట్

# మిమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదనిపిస్తోందా? - అందుకు కారణం తెలిస్తే షాక్ అవుతారు!



తమల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని కొంతమంది అనుకుంటూ ఉంటారు. తమకంటూ ఎవరూ లేరని, చుట్టూ ఉన్నవారు దూరం పెట్టారని భావిస్తారు. కానీ, నిజానికి మన అలవాట్లు, ఆలోచనా తీరు, మనస్తత్వమే కుటుంబ సభ్యులు, సన్నిహితులు లేదా బంధువులను మనకు దూరం చేస్తాయంటున్నారు మానసిక నిపుణులు. అందుకు కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!అభద్రతా భావం : దగ్గరి వారు ఎప్పుడూ తమకు మొదటి స్థానం దక్కుతుందని ఆశిస్తారు. కానీ, మీరు వేరే వారికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, వారు తమను తాము తక్కువగా చేసుకుంటారు. దీంతో వారు ' మాకంటే వారే ఎక్కువైపోయారా?' అనే ప్రశ్న వారిలో మొదలవుతుంది. తద్వారా మీతో ఉన్న అనుబంధం బలహీనం అవుతుంది. ఫలితంగా, మీకు తెలియకుండానే వారు క్రమంగా దూరం అవుతారు. ఈ క్రమంలో బయటి వ్యక్తులతో సంబంధాలు అవసరమే. కానీ, అవి మన దగ్గరి వారు దూరం అయ్యే విధంగా ఉండకూడదు. మన కష్టకాలంలో తోడుగా నిలిచే వారికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల బంధాలు విచ్ఛిన్నం కాకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలి? - ఎలా చేయాలి?అతిగా విమర్శించడం : ఎదుటివారిలోని తప్పులను మాత్రమే వెతుకుతూ, ఎప్పుడూ విమర్శిస్తూ ఉంటే వారు మనతో ఉండటానికి ఇష్టపడరు. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. అలాగే, ఏదైనా అపార్థాలు వచ్చినప్పుడు 'నేనే ఎందుకు తగ్గాలి'? లేదా 'నేనే కరెక్ట్' అనే అహం మీకు, మీ సన్నిహితుల మధ్య గోడలు కడుతుంది. అలాకాకుండా ఉండాలంటే, మీ తప్పు ఉన్నా లేకపోయినా సర్దుకుపోయే గుణం ఉండాలంటున్నారు నిపుణులు.క్షమించలేకపోవడం : 'నీళ్లు ఎప్పుడూ ముందుకే వెళ్తాయి' అనే మాటను సాధారణంగా జీవత గమనాన్ని లేదా కాలాన్ని ఉద్దేశించి వాడుతుంటారు. ఎలాగైతే నదిలో పాత ప్రవాహం వెళ్ళి కొత్త నీరు చేరుతుందో, అలాగే గతంలో మీ సన్నిహితుల వల్ల బాధపడిన సంఘటనలు మార్చిపోయి వారితో సన్నిహితంగా మెరగాలంటున్నారు నిపుణులు. అప్పుడే మనతో అందరూ ఉంటారని సూచిస్తున్నారు.అబద్ధాలు : ఏ బంధానికైనా నమ్మకం పునాది లాంటిది. అబద్ధాలు చెప్పడం లేదా ఇచ్చిన మాట తప్పడం వల్ల మీపై వారికి నమ్మకం పోతుంది. దీనివల్ల మీ మధ్య దూరం పెరుగుతుంది. మళ్లీ ఆ సన్నిహిత్యం రావడం కష్టం. అందుకే, సన్నిహితుల వద్ద మీరు నిజాయితీగా ఉండండి. అప్పుడే, ఎలాంటి పరిస్థితుల్లో అయినా మిమ్మల్ని అర్థం చేసుకుంటారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఎప్పుడూ మీతోనే ఉంటారని పేర్కొంటున్నారు.ఆర్థికంగా ఎదిగినప్పుడు : ఒక వ్యక్తి ఆర్థికంగా ఎదిగినప్పుడు, వారి ప్రవర్తనలో కూడా మార్పు వస్తుంది. అంతేకాదు, గతంలో మీకు ఆర్థికంగా సహాయం చేసిన అవసరం ఇప్పుడు లేదని వారితో నిర్లక్ష్యంగా వ్యవహరించవచ్చు. దీంతో వారి అవసరం మీకు లేదని భావించి దూరంగా ఉంటారు. లేదా మిమ్మల్ని చూసి వారికి అసూయ కలగవచ్చు. ఇలాంటి వ్యక్తిత్వం ఉన్నవారికి మీరు దూరంగా ఉండటమే మంచిదంటున్నారు నిపుణులు. కానీ, మిమ్మల్ని అర్థం చేసుకునే, ప్రోత్సహించే, తోడుగా ఉండే వారు మీఅవుతుంది. ఫలితంగా, మీకు తెలియకుండానే వారు క్రమంగా దూరం తో ఉండటం ఎంతో ముఖ్యమని చెబుతున్నారు. మంచి సంబంధాలు మనషులను, మనసులనూ బలంగా మారుస్తాయట.ఏదైనా బంధం బలంగా ఉండాలంటే సమయం, శ్రద్ధ అనేవి అవసరం. మీరు వారికి సమయం కేటాయించడం, తరుచూ వారిని కలుస్తూ ఉండటం వల్ల వాళ్లూ ఎప్పుడూ మీకు దూరంగా ఉండరు.ఏదైనా మనస్పర్థలు వస్తే మనసులో పెట్టుకోకుండా నేరుగా మాట్లాడి పరిష్కరించుకోవాలి.కేవలం అవసరం ఉన్నప్పుడే కాకుండా, అప్పుడప్పుడు ఫోన్ చేసి పలకరించడం లేదా పండగలకు, వేడుకలకు కలవడం వల్ల ఆప్యాయత పెరుగుతుంది.చిన్నచిన్న తప్పులను లేదా మాటలను పట్టించుకోకుండా వదిలేయడం నేర్చుకోవాలి. అహంకారం కంటే అనుబంధమే గొప్పదని భావించాలి.శుభకార్యాల కంటే, వారు ఏదైనా కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడితే ఆ బంధం జీవితాంతం గుర్తుంటుంది.ఏదైనా ముఖ్యమైన విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు మీ సన్నిహితులతో చర్చించడం వల్ల వారికి మీరు ఇచ్చే గౌరవం అర్థమవుతుంది.మీరు వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేయడానికి పెద్ద పెద్ద పనులు చేయాల్సిన అవసరం లేదు. అప్పుడప్పుడు వారికి చిన్నచిన్న సర్ప్రైజ్?లు ఇవ్వడం లేదా వాళ్లు మీకు చాలా ముఖ్యమని అర్థమయ్యేలాగే చేస్తే బంధం బలపడుతుంది.కుటుంబ సభ్యులు, సన్నిహితుల?తో కలిసి భోజనం చేయడం, షాపింగ్, షికారుకు వెళ్లడం లాంటివి చేస్తుండాలి. అప్పుడే, వాళ్లంతా మీ కోసం ఉన్నారని అనిపిస్తుంది. దీంతో మిమ్మల్ని పట్టించుకోవడం లేదనే భావన దూరమవుతుందట.

# అమ్మవారికి పసుపు మాల- దాని వెనుక అసలు కారణమేంటో తెలుసా?




అమ్మవారు అనగానే ఆదిపరాశక్తి దుర్గాదేవి గుర్తుకు వస్తుంది. సౌభాగ్య సిద్ధి కోసం, దృష్టి దోష నివారణ కోసం అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం అనేది ఒక ఆచారం. అయితే ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు దీని వెనుక గొప్ప ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంతరార్థం దాగి ఉంది. అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఒక అద్భుతమైన పౌరాణిక నేపథ్యం, అంతరార్థం ఉంది. దేవీ భాగవతం, ఇతర శాక్తేయ గ్రంథాల ప్రకారం పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఉన్న ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంతరార్థం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.అమ్మవారికి పసుపు కొమ్ముల మాల ఎందుకు వేస్తారు?పసుపు అనేది సౌభాగ్యానికి, మంగళానికి చిహ్నం. అమ్మవారు స్వయంగా పసుపు వర్ణంలో ప్రకాశిస్తుంటారు. అందుకే ఆ తల్లిని మంగళ రూపిణి అంటారు. పసుపు కొమ్ములు భూమి నుంచి ఉద్భవించిన స్వచ్ఛమైన ప్రకృతి ప్రసాదాలు. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావిస్తాం కాబట్టి, ఆమెకు ఇష్టమైన పసుపు కొమ్ములతో మాల వేసి ఆరాధిస్తాం. శుక్రవారం రోజు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల సమర్పించడం మంచిది.పసుపు కొమ్ముల మాల వేయడంలో అంతరార్థం ఏమిటి?జన్మరాహిత్యం: పసుపు కొమ్మును భూమిలో పాతిపెడితే మళ్లీ మొలకెత్తుతుంది. కానీ దానిని ఉడికించి ఎండబెడితే అది మళ్లీ మొలకెత్తదు. మనలోని అరిషడ్వర్గాలను, కోరికలు దహించి వేసి, పునర్జన్మ లేకుండా తనలో ఐక్యం చేసుకోమని అమ్మవారిని వేడుకోవడమే ఈ పసుపు కొమ్ముల మాల వేయడంలో అంతరార్థం.ప్రతికూల శక్తులు తొలంచడంపసుపు ఒక అద్భుతమైన క్రిమిసంహారిణి. పసుపు మాల వేయడం వల్ల మన చుట్టూ ఉన్న ప్రతికూల శక్తులు తొలగిపోతాయని నమ్మకం.పసుపు కొమ్ముల మాల ఎలా వేయాలి?అమ్మవారికి వేసే పసుపు కొమ్ముల మాలలో ఉండాల్సిన పసుపు కొమ్ముల సంఖ్య మన సంకల్పాన్ని బట్టి ఉంటుంది. సాధారణంగా 108 కొమ్ములతో మాల తయారు చేస్తారు. అష్టోత్తర శత నామావళికి ప్రతీకగా 108 కొమ్ములతో మాల వేయడం అత్యంత శ్రేష్ఠమని శాస్త్రం చెబుతోంది. వీలు కాని వారు అందులో సగమైనా 54 కొమ్ములతో కూడా మాల తయారు చేసి అమ్మవారికి సమర్పించవచ్చు. కనీసం 21 లేదా 11 కొమ్ములతో మాల తయారు చేసుకోవడం శ్రేయస్కరం. పసుపు కొమ్ముల మాల వేసేటప్పుడు పసుపు దారంతోనే మాల కట్టడం చాలా ముఖ్యం. వీలైతే ఆ మాల కట్టేటప్పుడు లలితా సహస్రనామాలు పఠించడం మంచిదిపసుపు కొమ్ముల మాల ఫలితం ఏమిటి?వివాహం ఆలస్యం అవుతున్న వారు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తే త్వరగా కల్యాణ యోగం కలుగుతుంది. ముత్తైదువులు సౌభాగ్యం కోసం, భర్త శ్రేయస్సు కోసం అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తారుదృష్టి దోష నివారణఇంట్లో లేదా వ్యాపారంలో నరఘోష, దృష్టి దోషాలు అధికంగా ఉన్నవారు అమ్మవారికి ఈ పసుపు కొమ్ముల మాల సమర్పిస్తే దృష్టి దోషాలు తొలగిపోతాయి.పసుపు కొమ్ముల మాల వెనుక ఉన్న పౌరాణిక గాథపురాణాల ప్రకారం, అమ్మవారు శుంభ-నిశుంభులనే రాక్షసులను సంహరించే క్రమంలో, వారి సైన్యాధిపతి రక్తబీజుడితో యుద్ధం చేయాల్సి వస్తుంది. రక్తబీజుడి రక్తం నేల మీద పడితే మళ్లీ వందలాది మంది రాక్షసులు పుట్టుకొస్తారు. యుద్ధం వల్ల కలిగే ఉగ్రతను, తాపాన్ని తగ్గించుకోవడానికి, యుద్ధంలో కలిగే గాయాల నుంచి ఉపశమనానికి అమ్మవారు ప్రకృతి ప్రసాదమైన పసుపును ఆశ్రయించిందని దేవీభాగవతంలో వివరించి ఉంది. పసుపులోని క్రిమిసంహారక గుణం, శాంతిని ఇచ్చే స్వభావం వల్ల అమ్మవారు ఉగ్రరూపాన్ని వీడి ప్రశాంతంగా మారుతుంది. అందుకే ఆమె చల్లని చూపు కోసం పసుపు కొమ్ముల మాల వేస్తాంప్రకృతి సంబంధంగాయత్రీ హృదయంలో చెప్పినట్లుగా, అమ్మవారు 'విరాడ్రూపిణి'. అంటే ఈ సృష్టి లోని ప్రతి అణువు ఆమె స్వరూపమే! పసుపులో పృథ్వీ తత్త్వం ఉంటుంది. గాయత్రీ హృదయం ప్రకారం, అమ్మవారి పాదాలు పృథ్వీ లోకానికి ప్రతీకలు. భూమి తనలోని సారాన్నంతటినీ ఒక కొమ్ము రూపంలో దాచి పెడితే అది పసుపు కొమ్ము అవుతుంది. భూమి సంపూర్ణ శక్తిని అమ్మవారికి మాలగా సమర్పించడంలోని రహస్యం ఇదే!ఎందుకు అమ్మవారికే వేస్తారు?హిందూ సంప్రదాయంలో స్త్రీకి 'పసుపు' సౌభాగ్య చిహ్నం. పార్వతీ దేవి తన ఒంటి నలుగు మిశ్రమం నుంచే కదా వినాయకుడిని సృష్టించింది. అంటే పసుపులో సృజనాత్మక శక్తి ఉంది. ఆ శక్తి అమ్మవారికే సొంతం కాబట్టి పసుపు మాల ఆమెకు ప్రీతిపాత్రం. లలితా సహస్రనామం ప్రకారం అమ్మవారిని 'హరిద్రా కుంకుమ ప్రియ' అని పిలుస్తారు. అంటే పసుపు, కుంకుమలంటే అమ్మవారికి అమితమైన ఇష్టం.పసుపు కొమ్ము మాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యం పసుపు కొమ్ము మాల వేయడం అంటే మనలోని "అజ్ఞానాన్ని" వదిలించుకోవడం. పసుపు కొమ్ములను దారంతో బంధించి అమ్మవారి పాదాల చెంత ఉంచడం వల్ల మన మనస్సు పసుపు లాగే పవిత్రంగా, మంగళకరంగా మారుతుందని భక్తుల విశ్వాసం. అమ్మవారికి పసుపు మాల వేస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం రెండూ కలుగుతాయి.

ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

బుధవారం, మార్చి 04, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
8

# హర్మూజ్ జలసంధి మూతతో ఆయిల్ తిప్పలు !

పిల్లికి చెలగాలటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్మూజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది. ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్మూజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్మూజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్మూజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్‌జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హార్మూజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని




కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహాల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్మూజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్మూజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

# తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు

**అమెరికా నెత్తిన భారీగా భారం పడడం ఖాయం**

**ఇప్పటికే 7వేల కోట్లు ఖర్చయినట్లు అంచనాలు**



**వాషింగ్టన్,మార్చి3:** 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే' అని అమెరికా మేధో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల అంటే దాదాపు రూ.3.1 లక్షల కోట్లకు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.59 కోట్లు చొప్పున ఖర్చవుతుందట. అమెరికా-ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియా లో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత అన్న భయాలు కలుగుతున్నాయి. ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బ్జడెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం.



# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

- **ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం**
- **కమేనీ కదలికలను గుర్తించి..పక్కాగా బాంబింగ్**

**వాషింగ్టన్,మార్చి3:** ఆధునిక యుద్ధవిద్యలో ఇప్పుడు పక్కాగా సమాచార సేవకరణ, దానిని అమలు పర్చడంలో అమెరికా-ఇజ్రాయెల్ విజయం సాధించాయని విదేవీ వార్తా సంస్థలు చెబుతున్నాయి. ముఖ్యంగా పక్కా ప్లాన్‌తో దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతమొందించడం సంచలనం సృష్టించింది. ఖమేనీ ఎక్కడ ఉంటారు.. ఎవరిని కలుస్తున్నారు.. ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు.. తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారన్న ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది. మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందని అంటున్నారు. కొన్నేళ్లక్రితమే సుప్రీంలీడర్‌ను తమ టా÷-గ్గ÷ట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు. టెహ్రాన్‌లోని పెస్టర్ స్ట్రీట్ సమీపంలోని సుప్రీంలీడర్‌కు చెందిన కాంపౌండ్‌లో రోజూవారీ కార్యకలాపాలను, ఖమేనీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది వాహనాలను పార్క్ చేసిన ప్రదేశాలను ఒక కెమెరాతో నెతన్యాహు ప్రభుత్వం నిత్యం గుర్తించేదని ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున శనివారం తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది. ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్-యూఎస్ఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక మీడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ మీడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.




**టెహ్రాన్,మార్చి3:** పశ్చిమాసియాలో తాజా ఘర్షణలు నాలుగో రోజుకు చేరాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలోని అమెరికా ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేశామని మంగళవారం ఇరాన్ ప్రకటించుకుంది. డ్రోన్లు, క్షిపణులతో కమాండ్ సెంటర్, కేంద్ర కార్యాలయాన్ని దెబ్బతీశామని వెల్లడించింది. 20 డ్రోన్లు, మూడు క్షిపణులతో టా÷-గ్గ÷ట్లను ఢీకొట్టాం. దాంతో ఆ ప్రాంతంలో ఇంధనాన్ని నిల్వ చేసే ట్యాంకులకు మంటలు అంటుకొని ఆ ప్రాంతమంతా పొగ అలముకుందని ఇరాన్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అందుకోసం డ్రోన్ల గుంపును పంపినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే.. బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. ఎరుపు రంగు మార్కింగ్‌లో ఉన్న భవనాలు, ఆ పక్కనే ఉన్న ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలి. కనీసం 300 మీటర్లు దూరంగా వెళ్లండి. ఆ భవనాలన్నీ హెజ్‌బొల్లా స్థావరాలకు దగ్గర్లో ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొంది.

# విరుచుకు పడుతున్న ఇరాన్

- **బహ్రెయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం**

## శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి వినతి పత్రం అందజేసిన గాయత్రి బ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు అర్చకులు




**ఎన్టీఆర్ జిల్లా మార్చి 3** జగ్గయ్యపేట పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యానికి నిరసనగా, అలాగే దేవాలయ ఆస్తులను పరిరక్షించాలని, అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ దేవాలయ అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయ ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అర్చకుల గౌరవం, దేవాలయ పరిరక్షణకు ఎలాంటి లోటు లేకుండా కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రామచంద్రుని పేట శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు


**ఎన్టీఆర్ జిల్లా మార్చి 3** జగ్గయ్యపేట మండలం,




రామచంద్రుని పేట గ్రామంలో రాధా రుక్మిణి సత్యభామ సాహిత స్వయంభు శ్రీకృష్ణ స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు రాయల నరసింహారావు, రాష్ట్ర లీడర్ సెల్ కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్,, జిల్లా రైతు విభాగ కార్యదర్శి మోరే దుర్గాప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం రామకృష్ణ, షేర్ మహమ్మద్ పేట గ్రామ పార్టీ అధ్యక్షులు కాకనబోయిన నాగరాజు, జొన్నలభట్ల సతీష్, రాయల హనుమంతరావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ మన్నే అప్పారావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం తలుపులు చంద్రగ్రహణం కారణంగా 7:30 ని లకు ఆలయం కవాటా బంధనం

**ఎన్టీఆర్ జిల్లా మార్చి 3**



పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున గ్రామంలో వేచి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ జిల్లా తేదీ 03-03-2026శ్రీ అమ్మవారి దేవస్థానం నందు చంద్రగ్రహణం కారణంగా 7:30 ని లకు ఆలయం కవాటా బంధనం చేయడం జరిగినది మరలా తిరిగి రేపు ఉదయం 5:30 ని ల గోపూజ తర్వాత దర్శనం కల్పించబడును తెలియపరచడమైనది.ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి బి. మహేశ్వర్ రెడ్డి. తెలియజేసినా రు


## మానవత్వం చాటుకున్న మదర్ థెరీసా ఎంటర్ప్రైజెస్

### ప్రమాద బాధితుడికి బియ్యం వితరణ




**సిద్ధవటం,మార్చి 3** మదర్ థెరీసా ఎంటర్ప్రైజెస్ మానవత్వం చాటుకుంది. మండలంలోని మాధవరం-1 పరిధి రామకృష్ణాపురంలోని రోడ్డు నెంబర్ -5లో నివాసం ఉంటున్న చల్లా వెంకటసుబ్బయ్య ఇటీవల రైలు ప్రమాదంలో కుడికాలు పాదం,భుజం పూర్తిగా దెబ్బతింది.ఏ పనులు చేయలేక మంచానికే పరిమితమైన వెంకటసుబ్బయ్యకు మంగళవారం మాధవరం-1 మహబూబ్నగర్ గ్రామానికి చెందిన మదర్ తెరిసా ఎంటర్ప్రైజెస్ అధినేత వెంకట్రామిరెడ్డి 25 కిలోల బియ్యం ప్యాకెట్టును వితరణంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చల్లా వెంకటసుబ్బయ్య రైలు ప్రమాదంలో కాలు పోగొట్టుకోవడం చాలా బాధాకరమన్నారు.నిరుపేద కుటుంబాన్ని దాతలు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఆయన కోరారు.

## వెంకటాపురం గ్రామపంచాయతీ లో శివారు గ్రామమైన సుబ్బారాయుడు గూడెం ఎస్సీ కులస్తులకు స్మశానవాటికను ఏర్పాటు చేయండి.

**ఏలూరు జిల్లా** : చింతలపూడి నియోజకవర్గంలో చింతలపూడి మండలంలోని వెంకటాపురం మాజీ సర్పంచ్ ఆది సత్యనారాయణ మాట్లాడుతూ వెంకటాపురం పంచాయతీ శివారు సుబ్బారాయుడు గూడెం గ్రామంలో ఎస్సీలకు స్మశానవాటిక లేక దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం లేకచాలా ఇబ్బందులు పడుతున్నాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కి జనసేన పార్టీ వారికి బిజెపి పార్టీ వారికి తెలుగుదేశం పార్టీ వారికి అందరికీ విన్నవించుకున్నాము చివరి రోజుల్లో కూడా స్మశాల వాటిగా స్థలం లేక ఇబ్బంది పడుతున్నాం ఇటీవల ఒకరు ఇటీవల ఒక మంచి చనిపోతే మా స్థలం మధ్యలో సమాధి చేయడం జరిగింది ఈ విషయంపై ఈరోజు మన ఎమ్మెల్యే రోషన్ కుమార్ వద్దకు మేమందరం ఎస్ ఎస్ సి కులస్తులం వెళ్లి విషయాన్ని తెలియపరచడం ఆయన వెంటనే స్పందించి విషయంపై తలచి తీసుకుంటారని హామీ ఇచ్చారు

# అయ్యా సీఎం రేవంత్ రెడ్డి గారు!? హ్యాపీ హోలీ....మాకెందుకీ రక్త కేళి ....!!

**ఓట్లేసిన పాపనికి రక్తం కళ్ళ చూస్తారా ..?**
**-- ప్రాణాలు పోతే గాని రోడ్డు పూర్తి చేయరా?**
**-- గుండ్లపల్లి - పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం లో నిర్లక్ష్యం వీడండి.**
**నడి రోడ్డు పై నిరసన తెలిపిన బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి.**



**గన్నేరువరం:** హ్యాపీ హోలీ అంటూ రంగుల పండుగ సంబరాలు చేసుకుంటుంటే, గన్నేరువరం మండలంలో డబుల్ రోడ్డు పై రక్త హోలీ జరుగుతుందని, అస్తవ్యస్తంగా , అసంపూర్తి పనులతో జాప్యం అవుతున్న గుండ్లపల్లి - పొత్తూరు రోడ్డు నిర్మాణ పనులు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మోఖంపై రంగులు చల్లుకొని నడిరోడ్డులో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గుండ్లపల్లి -- పొత్తూరు రహదారి డబల్ రోడ్డు నిర్మాణం పట్ల కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న ఈ డబుల్ రోడ్డు కోసం దశాబ్దాలుగా ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో హామీలు... ప్రతి ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటే, ఇక్కడి ప్రజలకు మాత్రం గాయాలు, ప్రమాదాలే మిగిలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 71 కోట్ల రూపాయల జి.ఓ. తీసుకొచ్చి శంకుస్థాపన చేసి ప్రచారంతో సరిపెట్టుకుందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే “100 రోజుల్లో రోడ్డు నిర్మిస్తా” అని హామీ ఇచ్చి, ఉన్న రహదారినే చెడగొట్టి కంకర పోసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. నిత్యం ఆ కంకర రాళ్లు ఎగిరిపడి చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని. తన మొఖంపై ఉన్న హోలీ రంగులా ప్రజల ముఖాలపై రక్తపు మచ్చలు పడుతున్నాయన్నారు.. ఓట్లేసిన పాపానికి ప్రజలు రక్తం కళ్లతో చూడాలా?” అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వర్షాకాలం వస్తే మండలం మొత్తం జలదిగ్బంధనానికి గురవుతుందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ రహదారి కేవలం అసౌకర్యం కాదు-- ఇది ప్రాణహాని అని, ప్రతి రోజు ప్రమాదాల అంచున ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల ప్రాణాలు కూడా విలువైనవేనన్నారు., ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి గుండ్లపల్లి పొత్తూరు డబల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మేం ఆ నాడు చెప్పింది ఇదే కదా..!

**కోర్టు కేసు విషయం దాస్తున్నారెందుకు..**
**మంత్రిపై నెపం నెట్టడానికి కారణమేంటీ**

**కరీంనగర్** జర్నలిస్టులకు ఇచ్చిన నివేశన స్థలాలు/డబుల్ బెడ్రూం ఇండ్ల కెటాయింపు విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని అప్పటి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే మమ్మల్ని నిందించారు. బయటకు వచ్చిన జాబితాకు పట్టాలు ఇచ్చిన తీరుకు పొంతన లేదని కుండబద్దలు కొట్టాం. అనర్హులైన జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వడం వల్ల అసలైన జర్నలిస్టులు అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాం. 2006లో జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ ద్వారా ప్లాట్లు కెటాయించినప్పుడే చాలా మంది జర్నలిస్టు సోదరులకు భూములు ఇవ్వలేదని, ఆ తరువాత మీడియాలోకి వచ్చిన వారు దశాబ్దాలుగా ఇదే ప్రొఫెషన్ లో కొనసాగుతున్నారని వారిని కాదని జర్నలిస్టేతరులకు, గతంలో లాభోక్తులుగా ఉన్న వారికి ప్లాట్లు కెటాయించారని దీనివల్ల అసలైన వారికి తీరని అన్యాయం జరుగుతోందని గుర్తించాం. ఈ విషయంపై పిర్యాదు చేస్తే జర్నలిస్టు సమాజానికి అన్యాయం చేశామని దుష్ప్రచారం చేశారు. ఇప్పుడిదే విషయాన్ని అదే యూనియన్ ప్రతినిధులు కొత్త కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. 118 మందితో పాటు 31 మంది అనర్హులకు ప్లాట్లు కెటాయించారంటూ ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకు నొక్కుతున్నారు..? ఇదే అంశాన్ని ఆనాడే ఒప్పుకున్నట్టయితే అసలైన వారికి న్యాయం జరిగేది కదా..!

ఆ సంగతేంటీ..?

ఇకపోతే 118 మంది జాబితాలోనూ బినామీలు, బీసీ సంఘాల నాయకుల పేర్లు జర్నలిస్టులుగా పేర్కొన్న విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదు. దీని వెనక ఉన్న గూడ్ పుఠాణీ ఏంటీ..? జర్నలిస్టు నాయకులు నిస్వార్థంగా ఉన్నట్టయితే గతంలో మాకు ప్లాట్లు కెటాయించారని నకిలీల పేర్లు జాబితాలో ఉన్నాయని అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటీ..? నిబద్దతో ఉన్న కలం కార్మికుల పొట్ట కొట్టే విధంగా కళ్లు మూసుకోవడానికి కారణమేంటీ..?

మంత్రి కారణమా..?

ఇకపోతే గత ఎన్నికలకు ముందు హడావుడిగా జాబితా తయారు చేసి పట్టాలు అందించిన విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం చెప్పారని విచారణ జరిపిన అధికారులు వివరాలు వెల్లడించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన జర్నలిస్టు సంఘ నాయకులారా... అసలు విషయాన్ని ఎందుకు మరుగున పెడుతున్నారు..? ప్లాట్ల కెటాయింపు విషయంపై కోర్టులో విచారణ జరుగుతున్నది వాస్తవం కాదా..? ఈ విషయంలో జిల్లాకు చెందిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ల వద్దకు వెళ్లి అభ్యర్థించినప్పుడు కోర్టు పరిధిలో ఉందని తేల్చిన విషయం నిజం కాదా..? మరి ఈ విషయాన్ని నూతన కలెక్టర్ గారి దృష్టికి ఎందుకు తీసుకెళ్ల లేదు..? కేవలం మంత్రి పొన్నం ప్రభాకర్ కారణంగానే కరీంనగర్ జర్నలిస్టుల ప్లాట్ల కెటాయింపుపై విచారణ జరిపారని చెప్పడం ఎంత వరకు సమంజసం..?


అడ్డుకున్నదెవరూ..?

2017లో కరీంనగర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా కలిసి సిట్టింగ్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గారిని కలిసింది వాస్తవం కాదా. శాతవాహన యూనివర్శిటీ వద్ద ఎలక్ట్రానిక్ మీడియా వారికి టవర్స్ కట్టిస్తానని గంగుల మాట ఇచ్చింది నిజం కాదా..? ఆ తరువాత చక్రం తిప్పిందెవరూ..? ఆ ప్రతిపాదనలు తెరపైకి రాకుండా చేసిందెవరూ..?

జాబితా క్లియర్ చేస్తారా..?

ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టుల పేర్లతో కూడిన జాబితా, వృత్తికే అంకితమై మరణించిన వారి కుటుంబాలను అక్కున చేర్చుకునే విధంగా కొత్త జాబితా తయారు చేసేందుకు ముందుకు రావల్సిన అవసరం ఉంది. గతంలో ప్లాట్లు తీసుకున్న వారందరి పేర్లు, బినామీలు, బీసీ సంఘాల నాయకుల పేర్లను తొలగించి కొత్త జాబితా తయారు చేయాల్సిన అవసరం ఉందని గమనించాల్సిన అవసరం ఉంది.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు

**ఎన్టీఆర్ జిల్లా మార్చి 3** జగయ్యపేట పట్టణంలోని ఈరోజు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో జగ్గయ్యపేట నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వడ్డేపూడి ఉమా మహేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యలపై వివరణాత్మక వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు.ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమాజంలో దివ్యాంగుల హక్కులు, సౌకర్యాలు మరియు అవకాశాల విస్తరణ కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఒక దివ్యాంగుడిగా దివ్యాంగుల అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు ని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, దివ్యాంగుల ప్రతి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో దివ్యాంగుల వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి కోటేశ్వరరావు , సెక్రటరీ గౌనె విజయలక్ష్మి , దారావత్ రవి నాయక్ మరియు వివిధ హోదాలలో ఉన్న పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి పై నిరంతరం పోరాటం చేస్తున్న వైసిపి సానుభూతి పరుల పై అక్రమ కేసులు

**వైఎస్ఆర్సిపి నాయకులు పది రోజులు అక్రమ అరెస్టు**
**ముక్తేశ్వరపురంలో రెండు కోట్ల 90 లక్షలు పైగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలు నిధులు దుర్వినియోగం చేశారని తెల్చారు.**
**పది రోజులు అక్రమ కేసులో ఉండి రిమాండ్ పై జైలు నుంచి బెయిల్ పై నేడు విడుదలైన వైసిపి సానుభూతిపరులు.**




**ఎన్టీఆర్ జిల్లా మార్చి 3** జగ్గయ్యపేట పట్టణంలో జైలు వద్ద విడుదలైన వారిని కలిసి ముక్తేశ్వరపురం గ్రామానికి వెళ్లి వారి నివాసాలో పరామర్శించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .పది మంది యువకులు ఈ పంచాయతీ నిధులు పై అవినీతి జరిగిందని పోరాడిన వ్యక్తుల పై సర్పంచ్ భర్త ఉమర్ అక్రమ కేసులు బనాయించారు.ఎవరైతే ఫిర్యాదు చేశారో వారిలో ఏడుగురిని ఈ అక్రమ కేసులో ఉంచారు.జగ్గయ్యపేట మండలం, ముక్త్యాలగ్రామలో వైసిపి కార్యకర్తలు, సానుభూతి పరుల పై పోలీసులు అక్రమ కేసులు.అధికారపార్టీ మెప్పుకోసం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారుగత ఆరునెలల నుంచి గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి పై వైసిపి నాయకులు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారుఫిర్యాదుతో అధికారులు స్పందించి గ్రామ పంచాయతీపై సమగ్ర విచారణ చేసి పంచాయతీలో రెండు కోట్ల 90 లక్షల పైగా సర్పంచ్ షేక్ హస్మతున్ డబ్ల్యూ/ఓ.ఉమర్, పంచాయతీ కార్యదర్శిలు నిధులు దుర్వినియోగం చేశారని జిల్లా ఉన్నతాధికారులు తెల్చారు.దీనితో వాళ్లకి అధికారులు షోకాజ్ నోటీస్ అందజేయడం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా ఒక వైపే అక్రమంగా కేసులు కట్టడం, మరోవైపు గాయాలు పాలైన ముస్లిం మహిళ షేక్ ఫరిదాబి ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించలేదు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కడ అవినీతి జరిగినా ప్రశ్నిస్తారు పోరాటం చేస్తారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, మండల యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ షాబుద్దీన్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా ఎస్సీ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కారు దూసుకొచ్చి వాణిజ్య పన్నుల ఇన్స్పెక్టర్ మృతి



**జైపూర్ ,మార్చి :3 :**జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం ఎక్స్ రోడ్ సమీపన ఘోర ప్రమాద ఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కమర్షియల్ టాక్స్ ఇన్స్పెక్టర్ అలపురి అనురాగ్ (35)కారు ఢీకొని మృతి చెందాడని స్థానిక పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం అనురాగ్ తన సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తుండగా ఇందారం వైపు నుండి కారు వేగంగా దూసుకొచ్చి ప్రమాదం ప్రమాదం సంభవించిందన్నారు. ప్రమాదంలో తలతో పాటు ఇతర శరీర భాగాలపై బలమైన రక్త గాయాలపాలై మృతుడు మరణించాడని తెలిపారు. కారు డ్రైవర్ అనుపమ్ కుమార్ అతివేగంగా అజాగ్రత్తగా కారు నడపడమే ప్రమాదానికి కారణమన్నారు.మృతుని తల్లి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## పరగడుపున పాలను తాగాలా.. వద్దా.. తాగితే ఏమవుతుంది.. వైద్యులు ఏమంటున్నారు..?

గోరు వెచ్చని పాలను తాగడానికి చాలా మంది ఇష్టపడతారు. వీటిని తాగడం వల్ల హాయిగా ఉండడంతో పాటు నిద్ర బాగా వస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని నమ్ముతారు. అలాగే మరికొందరు పేగుల ఆరోగ్యం కోసం తమ రోజును గోరు వెచ్చని పాలతో ప్రారంభిస్తూ ఉంటారు.గోరు వెచ్చని పాలను తాగడానికి చాలా మంది ఇష్టపడతారు. వీటిని తాగడం వల్ల హాయిగా ఉండడంతో పాటు నిద్ర బాగా వస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని నమ్ముతారు. అలాగే మరికొందరు పేగుల ఆరోగ్యం కోసం తమ రోజును గోరు వెచ్చని పాలతో ప్రారంభిస్తూ ఉంటారు. పాలల్లో క్యాల్షియం, ప్రోటీన్ తో పాటు శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. కనుక పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఖాళీ కడుపుతో పాలను తాగడం మంచిదేనా.. అన్న సందేహం చాలా మందికి కలుగుతుంది. అలాగే పాలను త్రాగడంపై ఉన్న మరికొన్ని సందేహాలు, అపోహల గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.ఉబ్బరం, ఆమ్లత్వం..ఖాళీ కడుపున పాలు తాగడం కొందరికి కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది. అయితే మరికొందరికి ఖాళీ కడుపున పాలు తాగడం వల్ల ఉబ్బరం, ఆమ్లత్వం కలిగిస్తుంది. కనుక పాలను ఖాళీ కడుపున తీసుకోవాలా వద్దా అన్నది సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. పాలు పోషకమైనవే అయినప్పటికీ ప్రతి ఒక్కరు వాటిని ఖాళీ కడుపుతో తాగలేరు. కొందరిలో ఇది ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్ వంటి సమస్యలను కలిగించవచ్చు. కనుక సున్నితమైన జీర్ణక్రియ ఉన్నవారు పాలల్లో ఓట్స్ లేదా ఇతర గింజలను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. ఇక పాలను తాగడం వల్ల శరీర జీవక్రియ తక్షణమే పెరుగుతుందని భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే అని వైద్యులు చెబుతున్నారు.కండరాల పెరుగుదలకు..పాలల్లో ప్రోటీన్ ఉంటుంది. కండరాల పెరుగుదలకు, మరమ్మత్తుకు ఇది సహాయపడుతుంది. కానీ జీవక్రియను పాలు పెంచవని వైద్యులు తెలియజేస్తున్నారు. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయడం, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల శరీర జీవక్రియ పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే బరువు తగ్గాలనుకునే వారు ఉదయం పూట కాకుండా వ్యాయామం చేసే సమయానికి దగ్గరగా పాలు మంచిది. అదే విధంగా గోరువెచ్చని పాలు కడుపులో ఆమ్లత్వాన్ని నివారిస్తాయని భావిస్తారు. గోరు వెచ్చని పాలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించినప్పటికీ పూర్తి కొవ్వు పాలు ఆమ్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. సులభంగా ఆమ్లత్వం వచ్చే ధోరణి ఉన్నవారు తక్కువ కొవ్వు ఉన్న పాలు తాగడం మంచిది లేదా ఖాళీ కడుపుతో పాలు తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు.ఎవరి సొంత నిర్ణయం వారిది..అలాగే కొందరు పూర్తి అల్పాహారంగా పాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. పాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వీటిని మాత్రమే అల్పాహారంగా తీసుకోకూడదు. కేవలం పాలను తాగి మధ్యాహ్నం భోజన సమయం వరకు ఉండడం అంత మంచిది కాదు కనుక పాలల్లో చియా గింజలు, ఓట్స్, అరటిపండు వంటి వాటిని కలిపి తీసుకోవడం మంచిది. ఇక కొందరు పాలను తాగడం వల్ల నిద్ర బాగా వస్తుందని ఉదయం పూట ఖాళీ కడుపుతో పాలు తాగుతూ ఉంటారు. పాలల్లో నిద్రకు సహాయపడే ట్రిప్టోఫాన్ ఉంటుంది. కానీ అది స్థిరంగా ఉండదు. నిద్ర బాగా పట్టాలనుకునే వారు ఉదయం పూట కంటే రాత్రి పడుకోవడానికి 30 నుండి 60 నిమిషాల ముందు పాలు తాగడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. అలాగే కొందరు పాలను మాత్రమే తాగడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయని భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే అని విటమిన్ డి తో పాటు ఇతర పోషకాలు తీసుకుంటేనే తగినంత క్యాల్షియం అంది ఎముకలు బలంగా తయారవుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు. పాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వీటిని ఖాళీ కడుపున తీసుకోవాలా వద్దా అనే విషయం సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

## ప్రోటీన్లు కావాలంటే శాకాహారులు వీటిని తినవచ్చు.. ఎంతో మేలు చేస్తాయి..

కండరాల పెరుగుదలకు వ్యాయామాలు చేసే వారు, ప్రతిరోజూ జిమ్ కు వెళ్లే వారు ఎక్కువగా జంతు ఆధారిత ప్రోటీన్ లపై ఆధారపడుతుంటారు. కండరాల పెరుగుదలకు ఎక్కువగా గుడ్లను, చికెన్ బ్రెస్ట్ వంటి వాటిని తీసుకుంటూ ఉంటారు. అయితే కండరాల పెరుగుదలకు కేవలం జంతు ఆధారిత ప్రోటీన్ లపై మాత్రమే కాకుండా మొక్క ఆధారిత ప్రోటీన్ లపై కూడా ఆధారపడవచ్చు.కండరాల పెరుగుదలకు వ్యాయామాలు చేసే వారు, ప్రతిరోజూ జిమ్ కు వెళ్లే వారు ఎక్కువగా జంతు ఆధారిత ప్రోటీన్ లపై ఆధారపడుతుంటారు. కండరాల పెరుగుదలకు ఎక్కువగా గుడ్లను, చికెన్ బ్రెస్ట్ వంటి వాటిని తీసుకుంటూ ఉంటారు. అయితే కండరాల పెరుగుదలకు కేవలం జంతు ఆధారిత ప్రోటీన్ లపై మాత్రమే కాకుండా మొక్క ఆధారిత ప్రోటీన్ లపై కూడా ఆధారపడవచ్చు. శాకాహారులు మాంసాహారాన్ని తీసుకోలేరు. అలాగే కొందరు వీగన్ ఆహారాలను మాత్రమే తీసుకుంటారు. అలాంటి వారు మొక్క ఆధారిత ప్రోటీన్ లను తీసుకోవచ్చు. ఇవి కూడా కండరాల పెరుగుదలకు అవసరమయ్యే ప్రోటీన్ లను అందిస్తాయి. కండరాల పెరుగుదలకు తోడ్పడే శాకాహార ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.కాయధాన్యాలు, తెల్ల శనగలు..మొక్క ఆధారిత ప్రోటీన్, సంక్లిష్ట కార్బొహైడ్రేట్స్ ను సమృద్ధిగా కలిగి ఉండే వాటిల్లో కాయధాన్యాలు కూడా ఒకటి. కండరాల మరమ్మత్తుకు అవసరమయ్యేన ఆమైనో ఆమ్లాలను అందిస్తాయి. కాయ ధాన్యాలను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు వ్యాయామాలకు కావల్సిన స్థిరమైన శక్తి కూడా లభిస్తుంది. తెల్ల శనగలు( కాబూలీ శనగలు) ప్రోటీన్ కు శక్తివంతమైన వనరు అని చెప్పవచ్చు. వీటిలో ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు అనేకం ఉంటాయి. ఇవి కండరాల సంకోచానికి, శక్తిని ఉత్పత్తి చేయడంలో ఎంతో సహాయపడతాయి. వీటిని ఉడికించి తీసుకోవడం ద్వారా శరీరానికి కావల్సిన ప్రోటీన్ తో పాటు ఇతర పోషకాలు కూడా లభిస్తాయి.కినోవా, పెరుగు..కండరాల పెరుగుదలకు అవసరమయ్యే ప్రోటీన్ ను అత్యధికంగా కలిగి ఉండే వాటిల్లో కినోవా ఒకటి. వీటిలో అతి ముఖ్యమైన తొమ్మిది అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. కండరాల పెరుగుదలకు, మరమ్మత్తులకు ఇవి మద్దతు ఇస్తాయి. కినోవాను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు శరీరానికి కావల్సిన ఇతర ఖనిజాలు కూడా లభిస్తాయి. ఇక ప్రోటీన్ తో పాటు క్యాల్షియంను కూడా కలిగి ఉండే వాటిల్లో పెరుగు ఒకటి. దీనిలో నెమ్మదిగా జీర్ణమయ్యే కేసైన్ అపే ప్రోటీన్ ఉంటుంది. ఇది రాత్రిపూట కండరాల విచ్ఛిన్నతను నివారించడంలో సహాయపడుతుంది. తీవ్రమైన వ్యాయామాలు చేసిన తరువాత త్వరగా కోలుకోవడంలో ఇది ఎంతో దోహదపడుతుంది. అదేవిధంగా పనీర్ ను తీసుకోవడం ద్వారా కూడా తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. కండరాల పెరుగుదలకు, మరమ్మత్తుకు ఇవి ఎంతో తోడ్పడతాయి.సోయా టోఫు, నట్స్..సోయాబీన్స్ నుండి తయారు చేసే టోఫు కూడా ప్రోటీన్ ను కలిగి ఉంటుంది. దీనిలో ప్రోటీన్ తో పాటు క్యాల్షియం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కండరాలను బలంగా తయారు చేయడంలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి.

# ఆదిలాబాద్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ

### మార్చ్ 8 న కొమరం భీమ్ కాలనీలో నిర్వహించే సభ కరపత్రాలు విడుదల సభకు భారిగా తరలి రావాలని తుడుం దెబ్బ సంఘం నాయకుల పిలుపు





**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :**?నిర్మల్ జిల్లా;ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ 8 మార్చ్ 2026న మావల మండలం కొమురం భీం కాలనీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర,వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ ;;;రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య.మరియు జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.నిర్మల్‌లో ఆదివాసి సంఘం నాయకులతో కలిసి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ, మహిళలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ, సమానత్వం మరియు స్వయం పరిపాలన హక్కులు కల్పించాల్సిన ఆవశ్యకత సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అయితే నేటికీ మహిళలపై అణచివేత, వరకట్న హత్యలు, భ్రూణ హత్యలు మరియు గృహహింస వంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తడానికి మహిళా సాధికారతను చాటిచెప్పడానికి ఏర్పాటు చేసిన ఈ సభకు బహు జన వాదం అన్ని వర్గాల ముఖ్య నాయకులు మహిళలు, ప్రజా స్వామికవాదులు,కార్యకర్తలు బుద్ధిజీవి మేధావులు, కార్మిక కర్షక ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభా విజయ వంతం చేయాలని తుడుం దెబ్బ ఆదివాసి సంఘం పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తుడసం గోవర్ధన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సురపు సాయన్న, జిల్లా నాయకులు మంద మల్లేష్, లింగన్న, పోతురాజు శ్రీనివాస్, భీమేష్, రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో ఆదివాసి మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా హోలీ సంబరాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ దినారి సాయినాథ్





**భైంసా మార్చ్ 03 :**భైంసా మండలం కేంద్రం లోని ఇలేగామ్ గ్రామంలో లోని కేంద్రంలో గ్రామ పెద్దలు, యువకులు అందరు కలిసి మెలిసి ఘనంగా జరుపుకుంటున్న రంగుల హోలీ పండుగ. సర్కిల్ ఇన్స్పెక్టర్ దినారి సాయినాథ్ మాట్లాడుతూ ఇలాగే అందరు కలిసి మెలిసి పండుగలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో అధ్యక్షులు బీజేపీ వనాల్వర్ నితీన్ గతో పాటు కే వినాయక్ పి శ్రీనివాస్ ఉప సర్పంచ్ గోవర్ధన్ అల్లాకొండ మధుకర్ గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగుల పండుగ: ఆచారాలు, కేరింతల మధ్య హోలీ రుద్ర సేన యూత్ సభ్యులు

**భైంసా మార్చ్ 03** భైంసా పట్టణం లోని పాటు పరిసర గ్రామాల్లో హోలీ పండుగను మంగళ వారం నాడు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు సాంప్రదాయాలు: మండలంలోని హోలీ వేడుకలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాల ప్రకారం, అడవుల నుంచి సేకరించిన మోదుగ పూలతో తయారుచేసిన సహజసిద్ధమైన రంగులను ఉపయోగించి వేడుకలు జరుపుకున్నారు.దురాడి - దులండి వేడు దురాడి" (కామదహనం) అనంతరం ఒకరికొకరు కుడకలు (ఎండు కొబ్బరి) పంచుకుంటూ, డప్పు వాయిద్యాల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేశారు.గ్రామాల్లో కోలాహలం:యువత డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ మండల వ్యాప్తంగా సందడి చేశారు. శాంతిభద్రతలతో చేపట్టారు.ఈ కార్యక్రమం లో రుద్ర సేన యూత్ సభ్యులు లవకుశ కోశాధికారి గోసుల రాకేష్ రంజిత్ సాయి తేజ అవినాష్ రన్వీర్ సుబ్బు తదితరులు పాల్గొన్నార



# అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్



భారత టీ20 క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడు భారత్ తరఫున అత్యంత విజయవంతమైన టీ20 ఇంటర్నేషనల్ కెప్టెన్‌గా అవతరించాడు. మ్యాచ్ గెలుపు శాతం ( విషయంలో సూర్య మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు. మార్చి 1, 2026 నాటి గణాంకాల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ 50 టీ20× మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించి 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించాడు. సూర్య గెలుపు శాతం 81.25%. కనీసం 50 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేసిన ఏ భారత కెప్టెన్ కంటే కూడా ఇది అత్యుత్తమం. మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 62 మ్యాచ్‌ల్లో 50 విజయాలు నమోదు చేయగా, గెలుపు శాతం 79.83 గా ఉంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ తన మొదటి 46 మ్యాచ్‌ల్లో 37 విజయాలు నమోదు చేసింది. సూర్య ఆలోచనా విధానం, వ్యూహాలతో పాటు రోహిత్ సెట్ చేసిన టీమ్ జట్టుకు కొత్త గుర్తింపును ఇచ్చాయి. ప్రస్తుతం ఇండియాను 2026 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ వరకు తీసుకెళ్లాడు. గ్రూప్ స్టేజ్, సూపర్-8లో జట్టు ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంది. ఇతర కెప్టెన్ల విషయానికి వస్తే, విరాట్ కోహ్లీ 50 మ్యాచ్‌ల్లో సుమారు 64 శాతం విజయాలు సాధించారు. ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ 72 మ్యాచ్‌లు ఆడగా, అందులో గెలుపు శాతం 59.28 గా నమోదైంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా వంటి పటిష్ట జట్లపై సిరీస్ విజయాలను అందుకుంది. అంతేకాకుండా టీ20 ఫార్మాట్లో జరిగిన 2025 ఆసియా కప్ టైటిల్‌ను కూడా భారత్ సూర్య నేతృత్వంలోనే కైవసం చేసుకుంది. 50 మ్యాచ్‌ల్లో 40 విజయాలు నమోదు చేయడం ద్వారా అఫ్గానిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గర్ అఫ్గాన్ రికార్డును కూడా సూర్యకుమార్ సమం చేశాడు. మొత్తం విజయాల సంఖ్య పరంగా రోహిత్ శర్మ ఇప్పటికీ ముందే ఉన్నారు. ఆయన టీ20×లలో భారత్‌కు 50 విజయాలను అందించాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను కూడా భారత్ కు అందించిన కెప్టెన్‌గా ధోనీ తరువాత రోహిత్ నిలిచాడు. ఆ తర్వాత ఆయన ఈ ఫార్మాట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా సైతం టీ20 వరల్డ్ కప్ విజయం తరువాత ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే గెలుపు శాతం పరంగా చూస్తే భారత్ తరఫున సూర్యకుమార్ యాదవ్ అందరి కంటే ముందున్నాడు. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాంట్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లో నెగ్గిన జట్టు టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు దూసుకెళ్తుంది. కోల్‌కతాలో మార్చి 4న జరిగే మరో సెమీఫైనల్లో నెగ్గిన జట్టు తొలి ఫైనలిస్ట్ అవుతుంది. ఇప్పటివరకూ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు టీ20 వరల్డ్ కప్ సాధించలేదు.

# అభిషేక్ శర్మ టెక్నిక్‌లో లోపాలు

**• టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్**



టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరుకుంది. సెమీ ఫైనల్‌లో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టుతో తలపడనున్న తరుణంలో టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ భారత జట్టును అప్రమత్తం చేశారు. టోర్నీ పొడుగునా భారత్ అద్భుతంగా ఆడినప్పటికీ.. సెమీస్ వంటి నాకౌట్ మ్యాచ్‌ల్లో చిన్న పొరపాట్లు కూడా భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టెక్నిక్, కీలక ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ సరళిపై ఇర్ఫాన్ పఠాన్ లోతైన విశ్లేషణ చేశారు.వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 10 పరుగులకే వెనుదిరగడం పట్ల ఇర్ఫాన్ పఠాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభిషేక్ శర్మ బ్యాటింగ్ స్టైల్లో ఓ కీలక లోపాన్ని గమనించినట్లు ఆయన వెల్లడించారు. షాట్ ఆడే సమయంలో అభిషేక్ శర్మ తన వెనుక మోకాలిని ఎక్కువగా వంచుతున్నాడని.. దీనివల్ల అతని శరీర సమతుల్యత దెబ్బతిని వెనక్కి పడిపోతున్నాడని ఇర్ఫాన్ పఠాన్ వివరించారు. నాణ్యమైన బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే బ్యాటర్ బరువు ముందు కాలిపై ఉండాలని.. అప్పుడే షాట్‌లో పవర్, కంట్రోల్ ఉంటుందని ఆయన సూచించారు. జింబాబ్వేపై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత అభిషేక్ ఫామ్ కాస్త తగ్గడం సెమీస్‌కు ముందు ఆలోచిం చాల్సిన విషయమేనని పేర్కొన్నారు.ప్రస్తుతం టీమిండి యా తరఫున ఈ టోర్నీలో 231 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌కు కూడా ఇర్ఫాన్ పఠాన్ ఓ కీలక సలహా ఇచ్చారు. సూర్య ఆరం భంలో అద్భుతమైన షాట్లు ఆడుతున్నప్పటికీ.. వాటిని భారీ స్కోర్లుగా మార్చడంలో ఈ మధ్య విఫలమ వుతున్నాడని పఠాన్ గుర్తు చేశారు. అమెరికాపై 84 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ తర్వాత సూర్య మళ్లీ ఆ స్థాయిలో మెరవలేదు. ఇంగ్లండ్ వంటి మేటి జట్లతో ఆడేటప్పుడు సూర్య క్రీజులో ఎక్కువ సమయం గడప డం జట్టుకు ఎంతో అవసరమని.. అతను కేవలం మెరుపులు మెరిపించడమే కాకుండా ఇన్నింగ్స్‌ను ఆఖరి వరకు నడిపించాలని పఠాన్ కోరారు.

# వివాదాలను దాటవేసిన స్మార్ట్ ఆర్జే



టీ20 ప్రపంచ కప్ 2026 సందడి నేపథ్యంలో టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ప్రముఖ కంటెంట్ క్రియేటర్ ఆర్జే మహవాష్‌ల మధ్య ఉన్న అనుబంధం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో పాపరాజీలు ఆమెను పలకరించినప్పుడు ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. పాపరాజీలు మహవాష్‌ను చుట్టుముట్టి, ఆమెకు ఇష్టమైన క్రికెటర్ ఎవరని ప్రశ్నించారు. ఈ ప్రశ్న వెనుక యుజ్వేంద్ర చాహల్ పేరును రాబట్టాలనే పాపరాజీల వ్యూహాన్ని ఆమె ఇట్టే కనిపెట్టేశారు. ఏమాత్రం తడబడకుండా, చాలా స్మార్ట్‌గా బదులిస్తూ.. "ఇంకేమైనా ఉందా నువ్వు కాంట్రవర్సీ (వివాదం) క్రియేట్ చేయాలని చూస్తున్నావు కదా.. చెబుతా నీ పని" అంటూ నవ్వుతూనే సెటైర్ వేశారు. తనపై వచ్చే పుకార్లను ఆమె ఎంత చాకచక్యంగా తిప్పికొట్టగలరో ఈ సమాధానంతో మరోసారి నిరూపితమైంది.ఆర్జే మహవాష్ పేరు యుజ్వేంద్ర చాహల్‌తో ముడిపడటానికి కొన్ని కీలక పరిణామాలు కారణమయ్యాయి. 2025లో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయంలో వీరిద్దరూ కలిసి బహిరంగంగా కనిపించడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపింది. అప్పటి నుండి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే, 2026 ప్రారంభంలో వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం గమనార్హం. ఈ పరిణామంతో వీరి మధ్య ఉన్న స్నేహబంధం తెగిపోయిందనే చర్చ మళ్లీ మొదలైంది.యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం గత ఏడాది కాలంగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. 2020లో కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మను పెళ్లాడిన చాహల్.. ఆమెతో విభేదాల కారణంగా మార్చి 2025లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి చాహల్ సింగిల్‌గా ఉంటున్నారు. వృత్తిపరంగా చూస్తే, ప్రస్తుత టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో ఆయనకు చోటు దక్కలేదు. అయితే రాబోయే ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ జట్టు తరఫున ఆయన తన మ్యాజిక్ స్పిన్‌తో మళ్లీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఆర్జే మహవాష్ గతంలో జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం ఉండటంతో, మీడియా అడిగే చిక్కు ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలో ఆమెకు బాగా తెలుసు. పాపరాజీలు తన ఫేవరెట్ క్రికెటర్ గురించి అడిగినప్పుడు నేరుగా సమాధానం చెప్పకుండా.. దాన్ని ఒక ఫన్నీ మూమెంట్‌గా మార్చేసి అందరి నోళ్లు మూయించారు. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది.

# నేడు టీ20 వరల్డ్ కప్ మొదటి సెమీఫైనల్



## సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య పోరు

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెమీఫైనల్ సమరం మరికొన్ని గంటల్లో మొదలుకానుంది. నేడు కోల్‌కతాలోని చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు మొదటి సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. సాధారణంగా క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ రైవల్రీ గురించి అందరూ గొప్పగా చెప్పుకుంటారు. కానీ, టీ20 వరల్డ్ కప్ చరిత్రలో కివీస్ వర్సెస్ ప్రొటీస్ మధ్య ఉన్న రికార్డులు చూస్తే ఎవరికైనా ఫ్యూజులు ఎగిరిపోవాల్సిందే. గణాంకాల ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు 5 సార్లు ముఖాముఖి తలపడ్డాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ ఐదు మ్యాచ్‌ల్లోనూ సౌతాఫ్రికానే విజయం వరించింది. ఒక్కసారి కూడా న్యూజిలాండ్ గెలవలేకపోయింది. ఈ సెమీఫైనల్‌లో గెలవాలంటే న్యూజిలాండ్ కేవలం సౌతాఫ్రికాతోనే కాదు, ఆ భయంకరమైన చరిత్రతో కూడా పోరాడాల్సి ఉంటుంది. ఒకవైపు చోకర్స్ ముద్ర పోగొట్టుకోవాలని సౌతాఫ్రికా, మరోవైపు ఐసీసీ టోర్నీల్లో సెమీస్ గండం దాటాలని కివీస్ పట్టుదలతో ఉన్నాయి. ప్రస్తుత టోర్నీలో సౌతాఫ్రికా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అన్-బీటన్ టీమ్‌గా సెమీస్‌కు రావడం విశేషం. వీరి మధ్య పోరు 2007లో మొదలైంది. తొలి వరల్డ్ కప్‌లో సౌతాఫ్రికా 6 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసింది. ఆ తర్వాత 2009లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 1 పరుగు తేడాతో, 2010లో 13 పరుగుల తేడాతో, 2014లో కేవలం 2 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాలను అందుకుంది. ఇక ప్రస్తుత 2026 వరల్డ్ కప్ గ్రూప్ దశలో తలపడినప్పుడు కూడా 7 వికెట్ల తేడాతో ప్రొటీస్ జట్టు ఈజీగా గెలిచేసింది. దీన్ని బట్టి చూస్తే న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికాకు ఉన్న ఆధిపత్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. అయితే, ఈ సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్ తక్కువ అంచనా వేయలేం. కేన్ విలియమ్సన్ నేతృత్వంలోని బ్లాక్ క్యాప్స్ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఒత్తిడిని జయించి చరిత్రను తిరగరాయాలని వారు భావిస్తున్నారు.

# ఆర్సీబీ ఫ్యాన్స్‌కు శుభవార్త




## హోం మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియంలోనే

ఐపీఎల్ ప్రారంభానికి ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు శుభవార్త అందింది. ఈసారి ఆర్సీబీ హోంగ్రౌండ్ బెంగళూరు నుంచి షిఫ్ట్ కానుందని కొన్నిరోజులుగా వర్తలు వస్తున్నాయి. గతేడాది తొక్కిసలాట ఘటన వల్ల చిన్నస్వామిలో ఇప్పుడప్పుడే మ్యాచ్‌లు జరగవు అని ప్రచారం సాగింది. అయితే ఆర్సీబీ మేనేజ్‌మెంట్ తాజా అప్డేట్‌తో ఈ ప్రచారానికి తెరదించింది. ఈసారి ఆర్సీబీ జట్టు తమ హోం మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియంలోనే ఆడనున్నట్లు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. 'నమస్కారం బెంగళూరు! మేం వచ్చేస్తున్నాం. బెంగళూరు ఫ్యాన్స్ రెడీగా ఉండండి. మిమ్మల్ని మళ్లీ అలరించేందుకు మన ఛాంపియన్లు చిన్నస్వామి స్టేడియానికి వచ్చేస్తున్నారు' అని ఆర్సీబీ పోస్టులో పేర్కొంది. అలాగే చిన్నస్వామిలో మ్యాచ్‌లను నిర్వహించడంలో మార్గదర్శకత్వం, సహకారం, మద్దతు అందించినందుకు కర్ణాటక ప్రభుత్వం, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, కర్ణాటక పోలీసులకు మేనేజ్‌మెంట్ కృతజ్ఞతలు తెలిపింది. ఐపీఎల్ సీజన్ కోసం సకాలంలో మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలను మెరుగుపరచడానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంది.

# అల్లూ వారింట పెళ్లి బాజాలు

# ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్



అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్ట్రీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టొవినో థామస్ హీరోగా తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాసిల్ జోసెఫ్ ఈ వేడుకలో కనిపించడంతో ఇండస్ట్రీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల అల్లు అర్జున్ హీరోగా బాసిల్ జోసెఫ్ ఓ సూపర్ హీరో కథను తెరకెక్కించబోతున్నారన్న వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. 'శక్తిమాన్' పేరుతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధమవుతోందని ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాసిల్ గతంలో స్పష్టం చేశారు. అయినప్పటికీ శిరీష్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలో బన్నీ స్వయంగా బాసిల్‌ను అందరికీ పరిచయం చేయడం మళ్లీ ఆ ప్రాజెక్ట్‌పై ఊహాగానాలకు తెరలేపింది. ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, బన్నీ?బాసిల్ జోసెఫ్ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ రెండు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఒకటి అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో పాన్ వరల్డ్ చిత్రం కాగా, మరొకటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ముఖ్యంగా అట్లీతో చేస్తున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

# థియేటర్లలో ఈ వారం

# పలు కొత్త సినిమాలు

ఈ వారం థియేటర్లలో పలు సినిమాలు విడుదలవుతున్నాయి. శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్'. శ్రీ హుసేన్ షా కిరణ్ దర్శకుడు. రెబా మోనికా జాన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. పాటలు, వినోదం లేకుండా సాగే అచ్చమైన క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇకపోతే 'ఈ చిత్రం నవ్విస్తుంది, భయపెడుతుంది. చివరివరకూ ఉత్కంఠభరితంగా సాగుతుంది' అంటున్నారు శివాజీ. ఆయన కీలక పాత్రలో ఈటీవీ విన్ ఒరిజినల్ మూవీగా రూపొందిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. లయ కథానాయిక. ఈ మూవీలో అలీ, ధనరాజ్, రోహన్, బబ్లూ, చిత్రం శ్రీను, కమల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తొలుత ఈ మూవీని నేరుగా ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా విడుదల చేయాలనుకున్నారు. కానీ, బలమైన కంటెంట్ కావడంతో థియేటర్‌కు తీసుకొస్తున్నారు. మార్చి 6న ఈ మూవీ విడుదల కానుంది. తెలుగు ప్రేక్షకులను అలరించడానికి మరో వినోదాత్మక కథ సిద్ధమైంది. శ్రీనాథ్ మాగంటి కథానాయకుడిగా బాల సతీశ్ దర్శకత్వంలో రూపొందుతున్న కామెడీ విలేజ్ డ్రామా 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గ్రాయత్రి రమణ కథానాయిక. కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. మార్చి 6న ఈమూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. కొత్తగా పెళ్లయిన మల్లేష్ అనే యువకుడికి శోభనం రోజు రాత్రి అతడి భార్య ఇచ్చిన షాక్ ఏంటి? దాని నుంచి అతడు ఎలా బయటపడ్డాడు? మల్లేష్‌కు ఊళ్లో ఉన్న పంచాయతీలు ఏంటి? అన్నది వినోదాత్మకంగా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ప్రముఖ నటి వరలక్ష్మి శరత్‌కుమార్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'సరస్వతి' ఈటీవీ విన్ సమర్పిస్తోంది. ప్రియమణి, ప్రకాశ్‌రాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'మహిళా ప్రధానమైన సినిమా అని సందేశం ఇచ్చినట్టుగా ఉండదు ఈ చిత్రం. థ్రిల్లింగ్‌గా సాగుతూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది.




## జూమ్ చేసి హీరోయిన్ల ఫొటోలు తీయడమేమిటి? : నటి సప్తమి గౌడ ఆగ్రహం

పబ్లిక్ ఈవెంట్‌లలో పాల్గొంటున్న సినీ నటీమణులను అభ్యంతర కోణాల్లో ఫొటోలు, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టు చేస్తున్నారని ప్రముఖ కన్నడ నటి సప్తమి గౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుచిత కోణాల్లో జూమ్ చేసి పోస్టు చేయడం సరికాదని ఆమె కొంతమంది ఫొటో, వీడియో గ్రాఫర్లపై మండిపడ్డారు. ఇటీవల విడుదలైన ది రైజ్ ఆఫ్ అశోకలో సప్తమి గౌడ నటించారు. తాజాగా ఆమె సామాజిక మాధ్యమం వేదికగా నటీమణులను అనుచితంగా చూపిస్తూ చేస్తున్న పోస్టులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నటీమణుల శరీరాలకు సంబంధించిన ఫొటోలను, వీడియోలను పెడుతూ కొందరు వ్యక్తులు అనుసరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని అన్నారు. ఇది మహిళలను అవమానించడమేనని పేర్కొన్నారు. మేం మా నటన ద్వారా అలరించడానికి మాత్రమే సినిమాల్లో ఉన్నామని అన్నారు. ఉద్దేశపూర్వకంగా వీడియోలను, ఫొటోలను జూమ్ చేసి పోస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈవెంట్‌లను కవర్ చేసే వారు కూడా తమ వృత్తికి గౌరవం ఇచ్చేలా వ్యవహరించాలని సూచించారు. తద్వారా వారు తమ మర్యాదను కాపాడుకోవాలని అన్నారు. ఈ విషయంలో ప్రతి నటీమణికి తాము అండగా ఉంటామని, పరస్పరం మద్దతుగా నిలుస్తామని అన్నారు. నటీమణుల పట్ల అనుచితంగా ఉన్న కొంతమందికి వ్యతిరేకంగా అందరూ అండగా నిలవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై రుక్మిణి వసంత్, ఆషికా రంగనాథ్ కూడా తీవ్రంగా స్పందించారు. నటీమణుల శరీరాలను జూమ్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని సామాజిక మాధ్యమ వేదికగా ప్రశ్నించారు. పరిశ్రమలో ఉన్న మహిళలందరూ ఈ సమస్యపై గొంతు విప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. కొందరు వ్యక్తులు అనుసరిస్తున్న తీరు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అవయవాలను జూమ్ చేసి తీయడం ఇతరుల గౌరవానికి భంగం కలిగించడమే అన్నారు. వృత్తి ధర్మాన్ని పాటించడం, కనీస మర్యాద, సభ్యతను మీ నుంచి మేం కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.



# 5న వృషకర్మ గ్లింప్స్ విడుదల




అక్కినేని నాగచైతన్య హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు కార్తీక్ వర్మ దండు తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో దీనిపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ ఒక ఆసక్తికరమైన వేదికను ఎంచుకున్నారు. ఈ నెల 5న విడుదల కానున్న 'వృషకర్మ' గ్లింప్స్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పి సి ఎక్స్ స్క్రీన్‌పై ప్రదర్శించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. కేవలం మీడియా ప్రతినిధులు మాత్రమే కాకుండా, పెద్ద సంఖ్యలో అక్కినేని అభిమానులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరుకానున్నారు. భారీ స్కేల్‌తో, హై టెక్నికల్ వాల్యూస్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాకు 'కాంతార' ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ గ్లింప్స్ చైతు కెరీర్‌లోనే ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# నేడు విరోష్ దంపతుల రిసెప్షన్

## ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వత్రం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కేరళ స్టోరీ-2 నుంచి కేరళ తొలగించాలి


## చిత్రంపై హైకోర్టులో మరో వ్యాజ్యం



బాలీవుడ్ నుంచి వచ్చిన 'ది కేరళ స్టోరీ 2' సినిమా టైటిల్ వివాదం కేరళ హైకోర్టులో మరో మలుపు తిరిగింది. ఈ చిత్ర పేరు నుంచి 'కేరళ' అనే పదాలను తొలగించాలని కోరుతూ తాజాగా మరో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కేరళ రాష్ట్రాన్ని ఉగ్రవాదానికి, మతమార్పిడులకు నిలయంగా చిత్రీకరిస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా ఈ సినిమా ఉందని పిటిషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై కోర్టు కూడా స్పందిస్తూ.. సినిమా విడుదలను వాయిదా వేయగా.. చిత్రబృందం డివిజన్ బెంచ్ నుంచి పర్మిషన్ తెచ్చుకుని విడుదల చేసింది. అయితే ఈ సినిమా విడుదలైన అనంతరం సినిమా టైటిల్‌ను మార్చాలంటూ ఒక రిటైర్డ్ సోషల్ సైన్స్ టీచర్, హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఒక మహిళా న్యాయవాది కలిసి పిటిషన్‌ను వేశారు. కేరళ పేరును టైటిల్‌లో వాడటం వల్ల ప్రపంచవ్యాప్తంగా కేరళీయులపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ఇది కేవలం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన ప్రచారమని పిటిషన్‌లో తెలిపారు. మరోవైపు ఈ సినిమా విడుదలై మిశ్రమ స్పందనలను తెచ్చుకుంది. ప్రస్తుతం కేరళలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సినిమా ప్రదర్శనను వ్యతిరేకిస్తూ నిరసనలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# పెద్ది సినిమా రన్‌టైమ్‌పై ఊహాగానాలు

## ఆ వార్తలను కొట్టి పారేసిన చిత్రబృందం




ప్రస్తుతం టాలీవుడ్‌లో భారీ నిడివి గల సినిమాల ట్రెండ్ నడుస్తోంది. కంటెంట్ బలంగా ఉంటే మూడు గంటలకు పైగా రన్ టైం ఉన్నా ప్రేక్షకులు ఆదరిస్తారని రీసెంట్‌గా 'పుష్ప 2' నిరూపించింది. ఈ క్రమంలోనే సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా కూడా 3 గంటల కంటే ఎక్కువ నిడివితో ఉండబోతోందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. సినిమా రఫ్ కట్ ఏకంగా 4 గంటలకు పైగా వచ్చిందని, ఎడిటింగ్ తర్వాత కూడా అది 3 గంటల పైనే ఉంటుందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిత్ర వర్గాలు కొట్టిపారేశాయి. సినిమా నిడివి గురించి వస్తున్నవన్నీ ఊహాగానాలేనని, అభిమానులు వీటిని నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. షూటింగ్ దశలో ఉన్న సినిమా రన్ టైం గురించి ఇప్పుడే మాట్లాడటం సరికాదని, దర్శకుడు బుచ్చిబాబు ఒక పక్కా ప్లానింగ్‌తో సినిమాను రూపొందిస్తున్నారని తెలిపారు. ఒక ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆడియన్స్‌కు బోర్ కొట్టకుండా సరైన నిడివితోనే వస్తుందని భరోసా ఇచ్చారు. వృద్ధి సినిమాస్ పతాకంపై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై నేషనల్ లెవెల్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. చరణ్ ఒక విభిన్నమైన లుక్‌లో కనిపిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com